హైదరాబాద్
ఆదివారం
13-1-2019
సంపుటి: 3, సంచిక: 16
పేజీలు: 8+8, వెల: రూ.5
/manamnews
www.manamnews.com

మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | TADEPALLIGUDEM | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అమెరికాలో ఎమర్జెన్సీ?

యోచిస్తున్న అధ్యక్షుడు ట్రంప్



5లో..

ముహూర్తం

శ్రీ చాంద్రమాన విళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం; తిథి: శుక్లపక్షం సప్తమి సా.6.52 వరకు; తదుపరి: అష్టమి;
నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉ.7.20 వరకు; తదుపరి: రేవతి;
వర్జ్యం: రా.8.01 నుంచి 9.43 వరకు;
దుర్ముహూర్తం: సా.4.11 నుంచి 4.54 వరకు;
రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు;
యమగండం: ప.12.00 నుంచి 1.30 వరకు;
అమృతఘడియలు: లేవు;

వాతావరణం



ఆదివారం వాతావరణం మబ్బులతో కూడి ఉంటుంది. మంచు ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత: 28 డిగ్రీలు
కనిష్ఠ ఉష్ణోగ్రత: 18 డిగ్రీలు
గాలి వేగం: గంటకు 16కి.మీ.

ఇదీలోకం!



రేపు మరో పార్టీతో పొత్తు పెట్టుకొని సార్..
హ్యాట్రిక్ కొడతాడేమో..!



ఆర్థిక సంఘం పనితీరు మారాలి

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజల్లో నిరాశ

- ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు చేయాలె
- అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించాలె
- ఆర్థిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్, జనవరి 12 (మనం ప్రతినిధి)

భారత ఆర్థిక వ్యవస్థను గుణాత్మక దిశగా నడిపించేందుకు ఆర్థిక సంఘం నడుం బిగించాల్సి వుందని మూసపద్ధతిలో కాకుండా తన పాత్రను వినూత్నంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభిప్రాయపడ్డారు. కొద్దిరోజుల్లో 15వ ఫైనాన్స్ కమిషన్ బృందం రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ, ఇతర సీనియర్ అధికారులతో శనివారం కీలక సమీక్ష నిర్వహించారు. చీఫ్ అడ్వయిజర్ రాజీవ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్ కే జోషీ, ఆర్థిక శాఖ సలహాదారు జీఆర్ రెడ్డి, సిఎంవో అధికారులు నర్సింగ్ రావు, స్మితా సబర్వాల్, మిగతా 2లో..



బరిలో దిగుతున్నా

2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ

- ఈసారి పోటీలో నేనుండటం ఖాయం
- డెమొక్రాటిక్ నేత తులసీ గబ్బర్డ్
- వారంలో అధికారిక ప్రకటనకు చాన్స్
- ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న తులసి..
- గెలిస్తే మొట్టమొదటి హిందూ మహిళ

వాషింగ్టన్, జనవరి 12:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఢీకొనేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు హిందూ మూలాలున్న డెమొక్రాటిక్ అమెరికా నాయకురాలు తులసీ గబ్బర్డ్ స్పష్టం చేశారు. ఆమె వ్యాఖ్యలను సీఎన్ఎన్ చానల్ ప్రసారం చేసింది. 2020లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసేందుకు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం తానూ రంగంలో ఉంటానని ఆమె తెలిపారు. ఈ విషయమై వచ్చే వారంలో అధికారిక ప్రకటన చేస్తానని అన్నారు. ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న తులసీ గబ్బర్డ్ (37) హవాయికి చెందినవారు. అమెరికా కాంగ్రెస్‌కు ఎన్నికైన మొట్టమొదటి హిందువు, మొట్టమొదటి సమోవాన్-అమెరికన్ జాతికి చెందినవారు. డెమొక్రాటిక్ పార్టీ ప్రైమరీలలో పాల్గొనే విషయమై క కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు మసాచుసెట్స్‌కు చెందిన అమెరికా సెనెటర్ ఎలిజబెత్ వారెన్ డిసెంబరు 31న ప్రకటించారు. కాగా తన ప్రచారంలో ప్రధాన ఇతివృత్తం.. ''యుద్ధం, శాంతి'' అని తులసీ గబ్బర్డ్ చెప్పారు. డెమొక్రాటిక్ పార్టీ తరపున ఈసారి అభ్యర్థిత్వం కోసం చాలామంది పోటీ పడుతున్నారు. వాళ్లలో మిగతా 2లో..



గుర్తుల గందరగోళం

పంచాయతీ అభ్యర్థుల ఆందోళన

- సర్పంచ్‌లకు 30, వార్డు సభ్యులకు 20 గుర్తులు
- తొలివిడత నామినేషన్ల గడువు ముగింపు
- సర్పంచ్ బరిలో 23,229 మంది అభ్యర్థులు వార్డుల్లో 93,501 మంది పోటీ

హైదరాబాద్, జనవరి 12 (మనం ప్రతినిధి)

పార్టీరహితంగా జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికల సంఘము గుర్తులను ఖరారు చేసింది. సర్పంచ్‌లకు 30 గుర్తులు.. వార్డు సభ్యులకు 20 గుర్తులను కేటాయించింది. అయితే కేటాయించిన గుర్తులపై అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. బ్యాలెట్ పేపర్ పై గుర్తులు ఒకదానికి ఒకటి దగ్గరి పోలికలు ఉండటంతో ఓటర్లు గందరగోళం అయ్యే అవకాశముందంటున్నారు. ఎన్నికలకు సంబంధించి తొలివిడతలో మిగతా 2లో..



ఎన్ఐఏ కస్టడీకి శ్రీనివాస్‌రావు

భద్రత మధ్య హైదరాబాద్‌కు

వారంపాటు ఎన్ఐఏ విచారణ

హైదరాబాద్, జనవరి 12:

వైసీపీ అధినేత జగన్‌పై కోడికత్తి దాడి కేసు నిందితుడు శ్రీనివాసరావును విజయవాడ నుంచి హైదరాబాద్‌లోని ఎన్ఐఏ కార్యాలయానికి తరలించారు. విజయవాడ సబ్‌జైలులో ఉన్న నిందితుడిని దర్యాప్తు బృందం కస్టడీలోకి తీసుకుంది. ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత గన్నవరం మిగతా 2లో..

100 శాఖలకు పెంచాలె

టీఆర్ఎస్ ఎన్నారై సెల్ వార్షికోత్సవాల్లో కవిత

- కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూస్క పోతుంది
- మన ఇండస్ట్రియల్ పాలసీని అమెరికా వారు మెచ్చుకుంటున్నరు
- 33 దేశాలకు విస్తరించిన టీఆర్ఎస్ శాఖలు



హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి):

100 ఎన్నారై శాఖలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ఎన్నారై సెల్ పని చేయాలని కల్వకుంట్ల కవిత అన్నారు. 8వ వార్షికోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ, టీఆర్ఎస్ ఎన్నారై సెల్ బాధ్యురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లికి పూల మాల వేసి, వార్షికోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎన్నారైలకు కవిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కవిత మాట్లాడుతూ...

యూకె, యూఎస్‌లతో మొదలైన టీఆర్ఎస్ ఎన్నారై శాఖలు ఇప్పుడు 33 దేశాలకు విస్తరించాయని మిగతా 2లో..

బలహీన సర్కారు

ప్రతిపక్ష పార్టీలకు కావాల్సింది అదే

- అలా ఉంటే దేశాన్ని దోచుకుంటారు
- యూరియా స్కాంలు చేసుకుంటారు
- బలమైన ప్రభుత్వం ఉండకూడదట..
- ఒక్కరిని ఓడించాలనే కలుస్తున్నారు
- కూటమికి సిద్ధాంత ప్రాతిపదిక లేదు
- అయోధ్య కేసుకు కాంగ్రెస్సే అడ్డం
- అగ్రవర్ణ పేదలకు 10% కోటా మేలు
- అది దేశాన్ని ముందుకు తీసుకెళ్తుంది
- సీబీఐకి ఆ రాష్ట్రాల్లో నిషేధం ఎందుకు
- తప్పులు చేశారని భయపడుతున్నారా
- బీజేపీ జాతీయ సదస్సులో మోదీ



2లో..

“ఇంట్లో ఎవరైనా పనివాళ్లను నియమించుకున్నప్పుడు వాళ్లు ఇంటిని దోచేయాలని అనుకుంటారా? మీ కుటుంబ విషయాలు బహిరంగంగా గుసగుసలాడుకుంటే సహిస్తారా?.. మీ ప్రధాన సేవకుడిగా ఎవరుండాలో మీరే నిర్ణయించుకోండి. దేశం కోసం అవిశ్రాంతంగా పనిచేసేవాడు మీ ప్రధాన సేవకుడు కావాలని మీరు అనుకోరా?”



మేమిద్దరం 50:50

యూపీలో తలో 38 స్థానాల్లో పోటీ

- మాయావతి, అఖిలేశ్ ప్రకటన
- కాంగ్రెస్‌కు అమేథీ, రాయ్‌బరేలి
- వాళ్లతో పొత్తు పెట్టుకోవడం వృథా
- మా ఓట్లు వాళ్లకు బదిలీ అవుతాయి
- బీఎస్పీ అధినేత్రి మాయావతి విమర్శ
- కార్యకర్తలకు అఖిలేశ్ సూచన

లఖ్‌నవూ, జనవరి 12:

ఒకప్పటి బద్ధ శత్రువులైన సమాజ్ వాదీ పార్టీ, బహుజన సమాజ్ వాదీ పార్టీ అధినేతలు అఖిలేశ్ యాదవ్, మాయావతి చేతులు కలిపారు. 2019 మే నెల లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. తమ ఉమ్మడి శత్రువు బీజేపీని ఎదుర్కోడానికి తమకు కాంగ్రెస్ పార్టీ అవసరం లేదని తేల్చిచెప్పేశారు. వాళ్లను కలుపుకోవడం వల్ల అసలు తమకు ప్రయోజనం ఏమీ ఉండబోదన్నారు. ఇక తమ పొత్తుతో మిగతా 2లో..

బరిలో దిగుతున్నా

(మొదటిపేజీ తరువాయి)



సెనెటర్లు కమలా హారిస్, కోరీ బుకర్, కిర్‌స్టెన్ గిల్లిబ్రాండ్, మాజీ ఉపాధ్యక్షుడు జో బిడెన్ ఉన్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు హౌసింగ్ సెక్రటరీగా వ్యవహరించిన జూలియన్ క్యాస్ట్రో కూడా డిసెంబరులో ఒక కమిటీని ఏర్పాటుచేసవారు. ట్రంప్ మీద పోటీ చేసేందుకు అభ్యర్థిని ఎన్నుకోడానికి డెమొక్రాట్లు గట్టిగా పోటీ పడుతున్నారు. గతంలో మాజీ విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్, సెనెటర్ బెర్నీ శాండర్స్ కూడా ఈ పోటీలో ఉండటంతో 2016లో ఒక్కో రాష్ట్రంలో నామినేటింగ్ పోటీలు పెట్టారు. క్లింటన్, శాండర్స్ మధ్య చర్చల సంఖ్యను తగ్గించాలన్న పార్టీ నిర్ణయానికి నిరసనగా 2016లో డెమొక్రాటిక్ నేషనల్ కమిటీలో నాయకత్వ పదవిని వదులుకోవడం ద్వారా తులసీ గబ్బర్డ్ ఒక్కసారిగా పత్రికల పతాక శీర్షికలకు ఎక్కారు. వారిద్దరి మధ్య తక్కువ చర్చలు జరగడం వల్ల క్లింటన్‌కు మేలు జరిగిందని విశ్లేషకులు అన్నారు. దాంతో అప్పుడు హిల్లరీ క్లింటన్ డెమొక్రాటిక్ అభ్యర్థిత్వాన్ని ఖాయం చేసుకుని, ట్రంప్ మీద పోటీ చేసి ఓడిపోయారు. శాండర్స్‌కు మద్దతు పలికిన అతి తక్కువ మంది కాంగ్రెస్ సభ్యులలో ఒకరిగా తులసీ గబ్బర్డ్ అప్పట్లో నిలిచారు. సిరియా అధ్యక్షుడు బషరల్ అల్ అసద్‌ను రహస్యంగా కలిసినందుకు ఆమె విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆయనను అధికారం నుంచి తొలగించడాన్ని తులసీ వ్యతిరేకించారు.


100 శాఖలకు పెంచాలె

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. రానున్న రోజుల్లో 100 శాఖలను ఏర్పాటు చేసి, ఆయా దేశాల్లో గులాబి జెండాలను రెపరెపలాడిస్తామన్నారు. ఈ పనిలో ఎన్నారై టీఆర్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలతో పాటు ఇతర దేశాల్లో ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, ఆయన మార్గదర్శనంలో పనిచేస్తూ...తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింప చేయాలని ఎన్నారైలకు కవిత పిలుపునిచ్చారు.

ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ సారు సైతం విదేశాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించారని, ఆయన సూచనలతో విదేశాల్లో ఉండే తెలంగాణ బిడ్డలు వివిధ పేర్లతో సంఘాలు పెట్టుకుని పనిచేసిన విషయం తెలంగాణ సమాజం మరువదన్నారు. శాఖలు ఏర్పాటు చేసిన సమయంలో రకరకాలుగా అవమానాలు, అవహేళనలు ఎదుర్కోన్న విషయం మనందరికి తెలుసునన్నారు. కంట తడి పెట్టిన ఎన్నారైలూ నాకు తెలుసునన్నారు. నవ్విన నాప చేను పండిన చందంగా తెలంగాణ సాధించుకున్నామని కవిత తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని.. ఇక, రెండవ సారి మరోసారి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ రెండో సారి కూడా అధికారంలోకి వచ్చామని కవిత వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నదన్నారు. తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. మన ఇండస్ట్రియల్ పాలసీని చూసి అమెరికా వాసులు ఇలాంటి పాలసీ మా వద్ద లేదన్న విషయం తెలంగాణ బిడ్డలుగా మనకు గర్వకారణం అన్నారు. తెలంగాణను చూసి, మన ప్రభుత్వ పనితీరు..రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విధానం చూసి మీరు గర్వపడేలా చేస్తామని ఎంపి కవిత అన్నారు. ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం రూ. 100 కోట్లు ఇప్పటికే మంజూరు అయ్యాయని, త్వరంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నారై పాలసీని ప్రకటిస్తారని కవిత తెలిపారు. అభివ ద్ధి చెందిన అమెరికా లాంటి దేశాలు, గల్ఫ్ వంటి దేశాల్లో తెలంగాణ బిడ్డల సమస్యలు ఒక్కో రకంగా ఉన్నాయన్నారు. అక్కడి వారికి, ఇక్కడ పార్టీకి వారధులుగా ఎన్నారై సెల్స్ పనిచేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వీడకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. మనమంతా కలిసి పనిచేస్తే దేశానికే కాదు ప్రపంచానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందన్నారు ఎంపి కల్వకుంట్ల కవిత. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ దేవీ ప్రసాద రావు, టీఆర్ఎస్ ఎన్నారై సెల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ కూర్మాచలం, టీఆర్ఎస్ యూకె అధ్యక్షులు అశోక్ దూసరి, న్యూజిలాండ్ శాఖ కోశాధికారి అభిలాష్ రంగినేని, యూఎస్ ప్రతినిధులు సుధీర్, సురేశ్, రమేశ్,టీఆర్ఎస్ ఖతార్ ప్రతినిధి అభిలాష్ బండి, సౌత్ ఆఫ్రికా ప్రతినిధి రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుల గందరగోళం



(మొదటిపేజీ తరువాయి)

నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. స్క్రూటిని కూడా పూర్తి అయింది.సర్పంచ్ పదవిలో 23,229 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, వార్డుల్లో 93,501 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 21 న ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులతో గుబులు పట్టుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కారు ను పోలి ఉండే ట్రక్కు గుర్తు ఈ వీ ఎం లో కనిపించింది. ట్రక్కు గుర్తుకు కూడా చాలా మంది ఓటర్లు ఓట్లు వేశారు. మొదటి ఈవీఎంలో కారు ఉండగా రెండో ఈ వీ ఎం లో స్వతంత్ర అభ్యర్థికి ట్రక్కు గుర్తు ఉంది. కొంత మంది తెలియక కారు అనుకొని ట్రక్కు గుర్తుకు వేసినట్లుగా ప్రచారం జరిగింది. దీంతో అభ్యర్థుల మెజార్టీ తగ్గడంతో పాటు నల్లగొండ జిల్లా నకిరేకల్, ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ ,రంగారెడ్డి జిల్లా తాండూర్, సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గంలో టీఆర్ ఎస్ అభ్యర్థులు ఓటమి పాలైనట్లుగా చర్చ జరుగుతోంది. ఆ నియోజకవర్గాల్లో ట్రక్కు గుర్తుకు భారీగా ఓట్లు పోలయ్యాయి.

దీంతో ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తులు ఇప్పుడు అభ్యర్థులకు గుబులు రేపుతున్నాయి. పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల ఊరుపేరు లేకుండా బ్యాలెట్ పేపర్ ఉంటుంది. అభ్యర్థికి అల్ఫాబెట్ ఆర్డర్ లో ఒక నెంబర్ కేటాయిస్తారు. ఆ నెంబరే గుర్తు ముందు ఉంటుంది. అంతేకానీ అభ్యర్థి పేరుగానీ ఫొటో గాని బ్యాలెట్ పేపర్ లో ఉండదు. ఓటు వేసే వాళ్లు తమ అభ్యర్థి సీరియల్ నెంబర్ అయినా గుర్తు పెట్టుకోవాలి లేదంటే అభ్యర్థికి వచ్చిన గుర్తునైనా గుర్తు పెట్టుకోవాలి. అయితే ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తుల్లో తొందరగా గుర్తుపట్టని సింబల్స్ ఉండడంతో గ్రామీణ నిరక్షరాస్య ఓటర్లు అయోమయానికి లోనయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. సర్పంచ్, వార్డు సభ్యుల గుర్తులు కూడా దగ్గరి పోలికలు ఉంటే మరింత గందరగోళం తప్పదు. సర్పంచ్‌కి వేసే ఓటు.. వార్డు సభ్యులకు వేసే అవకాశం ఉంది. గుర్తును ప్రచారం చేసుకోవడం కూడా కొంత ఇబ్బందిగానే ఉంది. సులువుగా గుర్తు ఉండి అర్థమయ్యే గుర్తులు ఎన్నో ఉన్నాయి. అలాంటివి విడిచి పెట్టి కష్టమైన గుర్తులు కేటాయించడంపై అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నువ్వా నేనా అన్నట్లుగా జరుగుతున్న పంచాయతీ బరిలో దిగుతున్న అభ్యర్థులను గుర్తులు గందరగోళంలో పడేస్తున్నాయి

ఆర్థిక సంఘం పనితీరు మారాలి

(మొదటిపేజీ తరువాయి)

సందీప్ సుల్తానియా, మానిక్ రాజ్, స్పెషల్ సిఎస్ రాజేశ్వర్ తివారి, ఫెనాన్స్ సెక్రటరీ రామక ష్ణారావు, పంచాయతీ రాజ్ సెక్రటరీ వికాస్ రాజ్, కమిషనర్ నీతూ ప్రసాద్, ఐటి సెక్రటరీ జిటివీ రావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్యకాలం నుంచి రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక పార్టీల ప్రభుత్వాలు వచ్చినాయి పోయినాయి కానీ ఎటువంటి గుణాత్మక మార్పును తీసుకురాలేక పోయిన నేపథ్యంలో తిరిగి లోతయిన విశ్లేషణ,ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు తీవ్ర అసంత ప్తితో నిరసన వ్యక్తం చేస్తుండడం విచారకరమన్నారు. దీనికి కాంగ్రేస్ బిజెపి అనే రెండు రాజకీయ వ్యవస్థలే మూలకారణమని సిఎం స్పష్టం చేశారు.

'' దేశానికి విశాలమైన విత్త విధానం వున్నది. వికేంద్రీకరణ చేయాల్సిన అధికారాలను అందుకు విరుద్ధంగా కేంద్రీకరించారు. పురోగతి సాధిస్తున్న రాష్ట్రాల విధానాల్లో జోక్యం చేసుకోవద్దని నేను నీతి ఆయోగ్ సమావేశాల్లో పాల్గొన్నప్పుడు స్పష్టం చేశాను.రాష్ట్ర ప్రగతిని దేశ ప్రగతిగా పరిగణించాలి. పురోగతి సాధిస్తున్న రాష్ట్రాలను నిరుత్సాహపరచొద్దు. చిన్న చిన్న నిధులను విడుదల చేయడానికి కూడా అనేక నిబంధనలను విధిస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రానికి నడుమ ఉండాల్సిన రాజ్యాంగ సంబంధం రోజురోజుకూ కనుమరుగవుతున్నది. రాష్ట్రాల అధికారాలు, హక్కుల పంపిణీ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రాలను కించపరిచే విధంగా వుండడం అత్యంత విచారకరం. ఫైనాన్స్ కమీషన్ పాత్రను ప్రస్తావిస్తూ సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రాలలో పర్యటించే క్రమంలో ఫెనాన్స్ కమీషన్ సభ్యులు ముందే వొక అభిప్రాయాన్ని కలిగి వుండడం సరికాదు. రాష్ట్రాన్ని పర్యటించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా క్షేత్ర స్థాయి పర్యటనకు ముందే వొక అవగాహనతో టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ చేయడం సరికాదన్నారు. వొక్కో రాష్ట్రానికి వొక్కో సాంస్కృతిక ఆర్థిక జీవిన విధానం వుంటుందనీ, ఆయా రాష్ట్రాల అవసరాల రీత్యా డివల్యూషన్ అంశం రాష్ట్రాల హక్కుగా పరిగణించి.. కేవలం విధనాల రూపకల్పనకు మాత్రమే ఫైనాన్స్ కమిషన్ పరిమితమైతే మంచిదన్నారు. చర్చించిన ఈ అంశాలన్నీ పరిశీలించి, తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాలను ద ష్టిలో ఉంచుకుని నివేదికను రూపొందించాలని ఆర్థిక శాఖ అధికారులకు సిఎం సూచించారు.

బడ్జెట్ పై ముందస్తు కసరత్తు

బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి ఏర్పాట్లు అందుకు కావాల్సిన ముందుగా అవసరమైన చర్యల మీద ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్ర ప్రజల జీవికను నిర్వచించుకున్న అనంతరమే ప్రజల అవసరాలను అన్నిరంగాల్లో పరిశీలించిన మీదటనే తుది బడ్జెట్ కు రూపకల్పన చేయాలని సిఎం స్పష్టం చేశారు. కేవలం వొక్క ఏడాదికా లేకా ఐదేండ్ల పూర్తి కాలానికా అనే అవగాహనతో మనం రూపొందిస్తున్న బడ్జెట్ విధి విధానాలు ఉండాలన్నారు. తెలంగాణ నేడు ఎక్కడ వున్నది..రానున్న ఐదేండ్ల తర్వాత ఎక్కడ ఉండబోతున్నది అనే అవగాహనతో అంచనాతో బడ్జెట్ ను రూపొందించాలన్నారు. ప్రభుత్వం కేవలం చట్టాలను అమలు పరచడమే కాకుండా రాష్ట్రాభివ ద్ధిని సులభతరం చేస్తూ వొక ఉత్ప్రేరకంగా ఉద్దీపనకారిగా తన పాత్రను నిర్వహిస్తుందన్నారు. బడ్జెట్ రూపకల్పనకు ముందు వొక సమగ్ర విధానాన్ని రూపొందించాలన్నారు. వొక్కొక్క అంశాన్ని తీసుకుని పనిని విభజించి సమస్యను ఛేదించే వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివద్దిని మరింత బలోపేతం చేసే దిశగా బడ్జెట్ వుండాలన్నారు. తెలంగాణ ఒక రాష్ట్రంగా తన అభివ ద్దిని పెంచుకోవడానికి ప్రగతి మార్గంలో పయనించడానికి, అవలంబించాల్సిన మార్గదర్శకాలేమిటి.? తెలంగాణ రాష్ట్రంగా మన ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న అశాలేమిటి.? అనే అంశాలను పరిగణలోకి తీసుకుని బడ్జెట్ ను రూపొందించాలన్నారు. ''సిఎంగా నన్ను ప్రజలు ఎన్నుకున్నప్పుడు నేను వారికి ఎంత గొప్పగా సేవలందించగలనో ఆలోచన చేయాలె. ఆదరాబాదరాగా కాకుండా ముందుగా వొక సమగ్ర అవగాహనకు వచ్చిన తర్వాతనే బడ్జెట్ ను రూపొందించడానికి పూనుకోవాలి. అటువంటి కీలక బడ్జెట్ ను రూపొందించడానికి పూనుకున్న వ్యక్తులు అధికారులు ఆ దిశగా తమ ద క్పధాన్ని ఏర్పరుచుకోవాలి. మనకున్న బలాలేమిటి బలహీనతలూమిటి మంచి చెడులను బేరీజు వేసుకున్న అనంతరమే పని ప్రారంభించాలి. రాబోయే ఐదేండ్ల కాలంలో రాష్ట్రానికి ఎంత డబ్బు వస్తున్నది ఎంత డబ్బు ఖర్చు కాబోతున్నదో అనే వొక సమగ్ర అంచానా వుండాలి.'' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నడుస్తున్న సాగు నీటి వనరులతో సహా ఇతర శాఖలను సోదాహరణలుగా తీసుకోన్న సిఎం., ఆ దిశగా బడ్జెట్ ప్రపోజల్స్ ను రూపోందించాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం బడ్జెట్ ను రూపొందించే క్రమంలో ముందుగా గత నాలుగు సంవత్సరాల కాలంలో ఎంత ఖర్చు చేసింది రాబోయే ఐదేండ్ల కాలంలో ఎంత ఖర్చు చేయనున్నది..అనే అంశాన్ని పరిగణలోకి తీసుకావలని సిఎం సూచించారు. నడుస్తున్న ఆర్థిక సంవత్సరం సహా రానున్న ఐదేండ్లకాలానికి మొత్తం కలిపి ఇరిగేషన్ శాఖ కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుకానున్నట్టు సిఎం తెలిపారు. కేంద్రం నుంచి అన్ని సాగునీటి ప్రాజెక్టులకు అన్నిరకాల అనుమతులను సాధించడం గొప్పకార్యమని అది బడ్జెట్ లో ప్రతిఫలించాలన్నారు.

గొర్రెల పంపిణీకి సంబంధించిన ఉదాహరణను ప్రస్తావించిన సిఎం అది ఎంతగొప్పగా ప్రజాదరణ పొందిందో తెలిపారు. దాంతో పాటు చేపల పెంపకం చేనేత రంగం,రాష్ట్రంలో పురోగతని సాధిస్తున్నట్టుగా చెప్పారు.

హైదరాబాద్ సిటీ గురించి

''హైదరాబాద్ గ్లోబల్ సిటీ. దేశంలోని ఏదు పెద్ద నగరాల్లో హైద్రాబాద్ వొకటి. కనీసం 100 పార్కుల అవసరం వున్నది. హైద్రాబాద్ ను రక్షించడానికి రేపటి భవిష్యత్తు తరాలను ద ష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి. అందులో వొక్క పేరాను మార్చాలంటే క్యాబినెట్ నిర్ణయం తీసుకునేంత స్థిరంగా నియమావళి రూపొందించాలన్నారు. రాబోయే ఐదేండ్ల కాలంలో హైద్రాబాద్ ను అద్భుతమైన గ్లోబల్ సిటీగా రూపొందించే దిశగా, ఎంతఖర్చు చేయాల్సి వున్నదో బడ్జెట్ ప్రతిపాదనలు ప్రతిఫలించాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు హైద్రాబాద్ వెన్నముక లాంటిది..'' అని సిఎం తెలిపారు.

మంత్రులకు సెక్రెటరీలకు శిక్షణకు సంబంధించి

క్యాబినెట్ రూపొందిన వెంటనే మొత్తం మంత్రులకు ఆయాశాఖల కార్యదర్శులకు వారి విధులు బాధ్యతలమీద అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆధ్వర్యంలో సునిశిత శిక్షణాకర్యాక్రమాలు చేపట్టాలని సిఎం సూచించారు. రాష్ట్రంతో సహా దేశ ఆర్థిక వ్యవహారాలను, సచివాలయ విధి విధానాలు, బడ్జెట్ రూపకల్పన నిబంధనలు, వాటి పరిమితులు, ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆయా మంత్రిత్వ శాఖల్లో చేపట్టే కార్యక్రమాలు అన్నీ సంబంధిత మంత్రుల కు తెలిసేలా శిక్షణ వుండాలన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర చేనేత ఉత్పత్తులకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో చేనేత కార్మికుల కళను పూర్తిస్తాయిలో వినియోగించుకోవాలన్నారు. దాంతో పాటు విద్యుత్ సగటు వినియోగంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనకు ముందు ఈ అంశాలన్నిటినీ పరిగణలోకి తీసుకోవాలన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆకర్షనీయ పర్యాటక కేంద్రంగా, భక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఎటువంటి విధానాలను అనుసరించాలో బడ్జెట్ రూపొందించే క్రమంలో సూత్రప్రాయంగా తగు సూచనలు చేస్తే బాగుంటుందన్నారు. అక్కడి త్రివేణి సంగమం అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మారబోతోందన్నారు. పర్యాటక ప్రయోజనాలమీద బడ్జెట్ ద ష్టి కేంద్రీకరించాలన్నారు. యునివర్సిటీ పరిశోధనలతో పాటుగా వ్యవసాయాన్ని అధునీకరించే అ:శాలపై అధికారులు విధి విధానాలను రూపొందించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ను ఏవిధంగా ముందుకు తీసుకు పోవాలో ఆ అంశాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. వైద్య విద్య రంగాలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి ప్రయివేటు యూనివర్సిటీల వల్ల కలిగే ప్రయోజనాలను పరిశీలించాలన్నారు. ఇతర రాష్ట్రాలకు వసలపోకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను ఆకర్షణీయంగా రూపొందించే దిశగా అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించే దిశగా విధి విధానాలను రూపొందించాలన్నారు. ఆరోగ్య తెలంగాణ దిశగా మానవీయ కోణంలో బడ్జెట్ విధానాలను రూపొందించాలని సిఎం అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా శద్ధిచేసిన పరిశుభ్రమైన తాగునీరు లభిస్తున్నదని., అది రాష్ట్రాభివ ద్ధి సూచికగా సిఎం పేర్కొన్నారు. పారిశ్రామిక అవసరాలను, మౌలిక సదుపాయాల అవసరాలను ద ష్టిలో ఉంచుకుని బడ్జెట్ అంచనాలను రూపొందించాలన్నారు.

బలహీన సర్కారు

న్యూఢిల్లీ, జనవరి 12: బలహీన ప్రభుత్వం వస్తే దేశాన్ని దోచుకోవచ్చని ప్రతిపక్షం భావిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మండిపడ్డారు. ఢిల్లీలోని రాంలీలా మైదాన్‌లో జరుగుతున్న బీజేపీ జాతీయ సదస్సును ఉద్దేశించి ఆయన శనివారం మాట్లాడారు. భారత రాజకీయాల్లో 'మహాకూటమి' పేరిట ఓ విఫల ప్రయోగం గురించి ఇటీవలి కాలంలో ఓ ప్రచారం జరుగుతోందని, వీళ్లంతా కలిసి ఒక నిస్సహాయ ప్రభుత్వం (మజ్‌బూర్ సర్కార్) ఏర్పడాలని కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లకు బలమైన ప్రభుత్వం (మజ్‌బూత్ సర్కార్) అవసరం లేదని, అది వస్తే వాళ్ల స్కాంలు మరోసారి ఆగిపోతాయన్నదే వారి భయమని మోదీ చెప్పారు. రైతులకు వారి పంటలకు సరైన ధర లభించడానికి తాము బలమైన ప్రభుత్వం రావాలనుకుంటున్నామని, కానీ ప్రతిపక్షాలు మాత్రం మళ్లీ యూరియా స్కాం చేయడానికి వీలుగా బలహీన ప్రభుత్వాన్నే కోరుకుంటున్నాయని విమర్శించారు. సాధారణంగా రాజకీయాలంటే సిద్ధాంతాల ప్రాతిపదికగా ఉంటాయని, కూటములు కూడా దూరదృష్టితో ఉంటాయని.. కానీ తొలిసారి అన్ని పార్టీలు కలిసి కేవలం ఒక్క వ్యక్తిని ఓడించడానికి కలుస్తున్నాయని మోదీ అన్నారు. అయోధ్య భూవివాదం పరిష్కారం కాకూడదని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన న్యాయవాదుల ద్వారా అయోధ్య కేసుకు అడ్డంకులు కలిగిస్తోందని, ఆరోపణలు చేయడం ద్వారా ప్రధాన న్యాయమూర్తిని సైతం అభిశంసించేందుకు వారు సిద్ధపడుతున్నార ని ఆరోపించారు. ప్రతి విషయంలోనూ దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఆలోచించే కాంగ్రెస్‌ది ఏం మనస్తత్వమని అన్నారు. అగ్రవర్ణ పేదలకు 10% రిజర్వేషన్ కల్పించడంపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ.. ఇది అన్ని సమస్యలకూ పరిష్కారం కాదు గానీ, దేశాన్ని కొత్తదిశలో ముందుకు తీసుకెళ్లగల సామర్థ్యం మాత్రం దానికి ఉంటుందన్నారు. దీనివల్ల నవభారతానికి ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. పైగా ఈ కొత్త అవకాశం వల్ల ఏ ఒక్కరి హక్కులూ పోవని అన్నారు. రైతుల సమస్య గురించి మాట్లాడుతూ.. ఇంతకుముందు ప్రభుత్వాలన్నీ రైతులను కేవలం ఓటర్లుగానే చూశాయని.. కానీ తమ ప్రభుత్వం మాత్రం వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేయడానికి తాము పగలు, రాత్రి కష్టపడుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాల్లో సీబీఐని నిషేధించినందుకు ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రభుత్వాలు ఏ అక్రమాలకు పాల్పడ్డాయని సీబీఐ గురించి భయపడుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పుడు వాలుల సీబీఐని వ్యతిరేకిస్తున్నారు.. రేపు మరో సంస్థను వ్యతిరేకిస్తారని.. ఆర్మీ, పోలీసులు, సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్, కాగ్.. అన్నీ తప్పేనని, కేవలం వాళ్లు మాత్రమే ఒప్పని ఎద్దేవా చేశారు. తాను మరికొన్ని నెలల్లో జైలుకు వెళ్తానని 2007లో ఒక కాంగ్రెస్ మంత్రి అన్నారని, వాళ్ల చివరకు అమిత్‌షాను జైల్లో కూడా పెట్టారని, కానీ తాము మాత్రం సీబీఐని గుజరాత్‌లోకి రానివ్వకుండా చట్టం ఏమీ చేయలేదని తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు యూపీఏ ప్రభుత్వం తనను 12 ఏళ్ల పాటు వేధించినా ఒక్క రోజు కూడా తాను తమ రాష్ట్రంలోకి సీబీఐ రాకను నిషేధించలేదని గుర్తుచేశారు. సామాన్య ప్రజల ప్రయోజనాల కోసం దేశం మారగలదని బీజేపీ ప్రభుత్వం రుజువు చేసిందని, ప్రభుత్వం అవినీతి లేకుండా.. అధికార కేంద్రాల్లో మధ్యవర్తులు లేకుండా నడవగలదని కూడా నిరూపించిందని చెప్పారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి తొలి ప్రధానమంత్రి అయి ఉంటే, దేశం ఇప్పుడు మరింత విభిన్నంగా ఉండేదని తెలిపారు. అలాగే, అటల్ బిహారీ వాజ్‌పేయి 2000 సంవత్సరం ఎన్నికల తర్వాత కూడా ప్రధానిగా ఉండి ఉంటే దేశం సరికొత్త ఎత్తులకు ఎదిగేదని మోదీ తెలిపారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం దేశాన్ని అంధకారంలోకి నెట్టేసిందని, యూపీఏ హయాంలో జరిగిన స్కాంలు, అవినీతి వల్ల భారతదేశం పదేళ్లను కోల్పోయిందని అన్నారు. 21వ శతాబ్దంలోని తొలి పదేళ్లు దేశానికి చాలా ముఖ్యమని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదన్నారు. ఇందుకు తాము గర్వపడుతున్నామని చెప్పారు. కేంద్రంలోను, 16 రాష్ట్రాలలోను బీజేపీ, మిత్రపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని తెలిపారు. ఒకప్పుడు కేవలం రెండు గదుల్లో, ఇద్దరే ఇద్దరు ఎంపీలతో నడిచిన పార్టీ.. ఇప్పుడు ఇంత పెద్ద స్థాయిలో జాతీయ సదస్సు నిర్వహించుకుంటోందని, ఇది చాలా అద్భుతం, మరువలేనిదని చెప్పారు. కాపలాదారును ఎవరూ ఆపలేరని, అతడు ఏ ఒక్కరినీ వదలిపెట్టడని.. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. ఇంతకుముందు రుణాలు రెండు రకాలుగా తీసుకునేవారని, వాటిలో ఒకటి కామన్ విధానం కాగా మరొకటి కాంగ్రెస్ విధానమని చెప్పారు. కాంగ్రెస్ విధానంలో బ్యాంకులు కాంగ్రెస్ పార్టీ వాళ్ల మోసకారి స్నేహితులకు బలవంతంగా రుణాలు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. ప్రజానుకూల విధానాలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని, దేశాభివృద్ధికి అడ్డంకులు కల్పిస్తోందని అన్నారు. బెయిల్ మీద బయటకు వచ్చిన నాయకులు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించలేరంటూ సోనియా, రాహుల్ మీద పరోక్షంగా విమర్శలు గుప్పించారు.

ఎన్ఐఏ కస్టడీకి శ్రీనివాస్‌రావు

(మొదటిపేజీ తరువాయి)

ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ప్రత్యేక కోర్టు ఆదేశాలతో శ్రీనివాసరావును కస్టడీలోకి తీసుకున్న అధికారులు అతడిని వారం పాటు విచారించనున్నారు. నిందితుడి అభ్యర్థన మేరకు న్యాయవాది సమక్షంలో ఎన్ఐఏ విచారించనుంది. శ్రీనివాసరావును విచారించే సమయంలో తాను ఎన్ఐఏ ఆఫీస్‌లోనే ఉంటానని శ్రీనివాసరావు తరపు న్యాయవాది సలీం తెలిపారు. జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో దాడి చేసిన నిందితుడు శ్రీనివాసరావును ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ విజయవాడ కోర్టు శుక్రవారం ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. అతడిని వారంపాటు ప్రశ్నించేందుకు అనుమతిచ్చింది. దీంతో శనివారం ఉదయం 10 గంటలకే ఎన్ఐఏ అధికారులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఎన్ఐఏ కోర్టుగా ఉన్న విజయవాడలోని ప్రిన్సిపాల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టుకు ఈ కేసు విచారణ బదిలీ అవడంతో నిందితుడు శ్రీనివాసరావును శుక్రవారం విశాఖ నుంచి కట్టుదిట్టమైన భద్రత నడుమ తీసుకొచ్చారు. న్యాయమూర్తి ఈ నెల 25 వరకూ రిమాండ్ విధించడంతో గాంధీనగర్‌లో ఉన్న జిల్లా జైలుకు తరలించారు. నిందితుడికి రిమాండ్ ఖైదీ నంబరు 87 కేటాయించి, ప్రత్యేక బ్యారక్‌లో ఉంచారు. అంతకుముందు అతడిని కస్టడీకి అప్పగించాలని ఎన్ఐఏ అధికారులు కోర్టులో పిటిషన్ వేశారు.

ప్రతిపక్ష నేత జగన్‌పై కోడికత్తి కేసులో ట్విస్ట్ నెలకొంది. నిందితుడు శ్రీనివాసరావును ఎక్కడకు తీసుకువెళ్లారో సమాచారం ఇవ్వాలని విజయవాడ సెషన్స్ కోర్టులో న్యాయవాది సలీం పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్ట్ విచారణకు స్వీకరించింది. నిందితుడి తరపు న్యాయవాదులకు సమాచారం ఇవ్వాలని కోర్టు ఎన్ఐఏకు ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాదుల సమక్షంలో విచారణ జరపాలని కోర్టు పునరుద్ఘాటించింది.

మేమిద్దరం 50:50

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్రమోదీకి.. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షాకు నిద్రలేని రాత్రులు తప్పవని హెచ్చరించారు. రెండు పార్టీలు తలో 38 లోక్‌సభ స్థానాలలో.. అంటే 50:50 ప్రాతిపదికన పోటీ చేయనున్నాయి. ముందునుంచి అనుకుంటున్నట్లుగా రాహుల్ గాంధీ పోటీ చేసే అమేథీ, సోనియా గాంధీ పోటీ చేసే రాయ్‌బరేలి స్థానాలను మాత్రం వదిలిపెడుతున్నారు. దాదాపు పాతికేళ్ల క్రితం అఖిలేశ్ యాదవ్ తండ్రి ములాయం సింగ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ, మాయావతి నేతృత్వంలోని బీఎస్పీల మధ్య విభేదాలు రావడంతో నాడు యూపీలోని సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలింది. 1995 నుంచి ఇప్పటివరకు రెండు పార్టీలు బద్ధశత్రువులుగా వ్యవహరించాయి. సంకీర్ణ ప్రభుత్వం నుంచి వైదొలగి ప్రభుత్వం కూలిపోయేలా చేసినందుకు సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు ఒక గెస్ట్‌హౌస్‌లో ఉన్న మాయావతిని చుట్టుముట్టి దాదాపు కొట్టినంత పని చేయడంతో ఇరు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత పరిస్థితి వచ్చింది. కానీ ఇప్పుడు జాతి ప్రయోజనాల కోసం తాము లఖ్‌నవూ గెస్ట్‌హౌస్ ఘటనను మర్చిపోవాలని, మళ్లీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు బీఎస్పీ అధినేత్రి మాయావతి స్పష్టం చేశారు. అదే సమయంలో అఖిలేశ్ యాదవ్ కూడా తమ పార్టీ కార్యకర్తలకు స్పష్టంగా చెప్పారు. ''మా కార్యకర్తలందరికీ ఒకటే చెప్పదలచుకున్నా. మాయావతిజీకి ఏ చిన్న అవమానం జరిగినా అది వ్యక్తిగతంగా నన్ను అవమానించినట్లే'' అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీని కూడా కలుపుకొన్నంత మాత్రాన తమకు ప్రయోజనం ఏమీ ఉండబోదని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నా వాళ్ల ఓట్లు తమకు బదిలీ కావు కాబట్టి వాళ్లతో పొత్తు అవసరం లేదని నిర్ణయించుకున్నట్లు మాయావతి చెప్పారు. దాంతో ఇక యూపీలో ఎస్పీ-బీఎస్పీ కూటమిలో కాంగ్రెస్‌కు స్థానం లేదని స్పష్టమైపోయింది.

గత సంవత్సరం జరిగిన ఉప ఎన్నికలలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసి సత్ఫలితాలు సాధించడంతో ఇప్పుడు మరోసారి ఇద్దరూ కలిసే బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రాతినిధ్యం వహించిన గోరఖ్‌పూర్ స్థానంలో కూడా భువా-భతీజా (అత్తా అల్లుళ్ల) కాంబినేషన్ విజయం సాధించడంతో వీరిద్దరి పొత్తు మరో స్థాయికి ఎదిగింది. తమ రెండు పార్టీలు కలిసి గత ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించాయని, కాంగ్రెస్ పార్టీ మాత్రం డిపాజిట్లు కూడా కోల్పోయిందని.. అందువల్ల ఎస్పీ బీఎస్పీ కలిస్తే బీజేపీపై గెలవగలమన్న విశ్వాసం తమకొచ్చిందని మాయావతి చెప్పారు. ఇది కేవలం ఎన్నికల్లో గెలవడానికి పెట్టుకున్న పొత్తు కాదని, దళితులు, ముస్లింలు, ఇతర మతపరమైన మైనారిటీల ప్రయోజనాలు కాపాడేందుకే కలిశామని అన్నారు. ఈ బంధం సుదీర్ఘకాలం కొనసాగుతుందని కూడా మాయావతి తెలిపారు. ''యే లంబా చలేగా'' అని ఆమె అన్నారు. ఈసారి జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తాము కలిసే పోటీ చేస్తామన్నారు. మాయావతిని ప్రధానమంత్రి అభ్యర్థిగా చేస్తారా అని విలేకరులు అడిగినప్పుడు.. యూపీ గతంలోనూ ప్రధానమంత్రులను ఇచ్చిందని.. మరో ప్రధానమంత్రి యూపీనుంచే వస్తే తమకు చాలా సంతోషమని అఖిలేశ్ అనడంతో మాయావతి ముఖంలో చిరునవ్వులు విరిశాయి.

కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం వల్ల తమకు గానీ, సమాజ్‌వాదీకి గానీ ఎలాంటి ఉపయోగం ఉండబోదని తమకు బాగా తెలుసని మాయావతి చెప్పారు. గత అనుభవాలను బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ తమకు ఓట్లు బదిలీ చేయదని తెలిసిందని, బహుశా వాళ్ల ఓట్లు బీజేపీకి బదిలీ చేయడానికి కుట్ర పన్నినట్లున్నారని ఆమె అన్నారు. తమ ఓట్లు కాంగ్రెస్‌కు వెళ్లాయి గానీ, అటు నుంచి ఇటు రాలేదని, దీన్ని 1996లో కూడా తాము అర్థం చేసుకున్నామని అన్నారు. సమాజ్‌వాదీకి 2017 అసెంబ్లీ ఎన్నికల్లో అదే అనుభవం ఎదురైందని తెలిపారు. ఆ ఎన్నికల్లో రాహుల్ - అఖిలేశ్ ఫొటోలు పోస్టర్ల మీద వేసి 'యూపీ కుర్రాళ్లు' అని స్లోగన్లు రాసినా ఎలాంటి ప్రభావం కనిపించలేదు. రక్షణ ఒప్పందాల అవినీతిలో కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దోషులేనని మాయావతి విమర్శించారు. 1975-77 మధ్య కొనసాగిన ఎమర్జెన్సీని కూడా ఆమె ప్రస్తావించారు.

చదువులతో పాటు సంబురాలు

- ముగ్గుల అలంకరణలు, పతంగుల పోటీలు
- సాయివికాస్‌లో చిన్నారుల ఆటాపాటా



హైదరాబాద్, జనవరి 11,(మనం ప్రతినిధి):సంస్కృతి, సాంప్రదాయాలు ప్రాచీన కళలు, సంస్కృతి సంప్రదాయలు, ఆటలు, పాటలకు తెలంగాణ పెట్టింది పేరు. ఇక్కడి పండుగల్లో దసరా, బతుకమ్మ తరువాత అంతటి ప్రాధాన్యత గల పండుగ సంక్రాంతి. తెలంగాణ వారు దీన్ని పతంగుల పండుగ అంటూ రంగురంగుల పతంగులు ఎగరేస్తూ సంబురాలు జరుపుకుంటారు. ప్రభుత్వం ప్రతి ఏటా అంతర్జాతీయ స్థాయి కైట్ ఫెస్టివల్ కూడా నిర్వహిస్తుంది. అనేక రాష్ట్రాల నుంచి పర్యాటకులు, సెలబ్రిటీలు వచ్చి దీనిలో పాల్గొంటారు. ఈ ఏడాది కూడా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో కైట్ ఫెస్టివల్‌ను జరుపుతున్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇక్కడి స్కూళ్లు, కాలేజీలు, తదితర విద్యాలయాల్లో కూడా పతంగుల ఉత్సవాలను విద్యార్థులు జరుపుకుంటున్నారు. ఇదే కోవలో హైదరాబాద్ ఉప్పల్‌లోని సాయి వికాస్, (సెయింట్ డొమ్నిస్టిక్స్) పాఠశాలలో కైట్ ఫెస్టివల్, ముగ్గుల పోటీలు, ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీవిద్యార్థులు, టీచర్లు ఈ సందర్భంగా ఆడి పాడారు. ఈ పాఠశాల నిర్వహకులు, యాజమాన్యం ప్రిన్సిపాల్ జహంగీర్ ఓ ముస్లిం కావడం విశేషం. ఉన్నత విద్యావంతుడైన ఆయన మతసామరస్యం పాటిస్తారు. హిందూముస్లింక్రిస్టియన్ అనే తేడా లేకుండా అన్ని పండుగలనూ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలోనే ఆయన సంక్రాంతి సంబురాలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ విధంగా సాయి వికాస్ పాఠశాల యాజమాన్యాన్ని కొనియాడుతున్నారు. అంతేకాదు, దీనికి గానూ ఆయన ప్రముఖుల అభినందనలు పొందుతున్నారు. ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు.

పీజేఆర్ సేవలు ప్రశంసనీయం

- ఘనంగా జనార్థనరెడ్డి జయంతి వేడుకలు
- విగ్రహానికి పూలమాలలు వేసిన నేతలు

హైదరాబాద్, జనవరి12(మనంప్రతినిధి) : మాజీ ఎమ్మెల్యే పి జనార్ధనరెడ్డి జయంతి వేడుకలు శనివారం నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖైరతాబాద్‌లో ఉన్న పీజేఆర్ విగ్రహానికి ఆయన తనయుడు, కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీభవన్ జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుమార్ రావు తదితరులు పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పీజేఆర్ పార్టీ కోసం చేసిన సేవలతో పాటు ఆయన ప్రజలకు అంకితమైన విషయాలను కుమార్ రావు వివరించారు. పీజేఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని చెప్పారు. తండ్రి బాటలో తనయుడు విష్ణు నడవాలని కోరారు. టీపీసీసీ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జి నిరంజన్, ప్రధాన కార్యదర్శి హజ్మా షకీర్, కార్యదర్శులు అల్లం భాస్కర్, జి కన్నయ్యలాల్, అధికార ప్రతినిధి కాల్వ సుజాత్ తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో భద్రం

- ప్రయాణికులు జాగ్రత్త వహించాలి: సీపీ వీసీ సజ్జనార్



హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి): చలికాలపు మంచు, పొగ కలిసిపోయి రహదారులపై మసక ఆవరించింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్, వీసీ సజ్జనార్ శనివారం మీడియాతో మాట్లాడారు. రాత్రి వేళ కురుస్తున్న దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు కనిపించక రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశమున్నందున ప్రజలు జాగ్రత్త వహించాల్సిందిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్ కోరారు. రాగల మూడు, నాలుగు రోజుల వరకు రాత్రి, ఉదయం సమయాల్లో పొగ మంచు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు సాధ్యమైనంత వరకు రాత్రి సమయాల్లో వాహన ప్రయాణం చేయకపోవడం మంచిదని భారత వాతావరణ శాఖ డైరెక్టర్, హైదరాబాద్ శాఖ డాక్టర్ కె. నాగరత్న అన్నారు. పగటి పూట ప్రయాణం చేయడం ఉత్తమమన్నారు. అత్యవసార ప్రయాణాలు చేయాలనుకునే వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సజ్జనార్ పలు సూచనలు చేశారు.

వాదనలు అయినై... వేటు తప్పదు

- మండలిలో మీడియాతో మాట్లాడిన పల్లా, బోడకుంటి

హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి): గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని టీఆర్ఎస్ పార్టీ వారిపై ఇప్పటికేకౌన్సిల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. అయితే, వారిపై నెల రోజులుగా విచారణ జరుగుతోంది. పార్టీ మారిన కొందరు సభ్యులు తమకు సమయం అడిగితే మండలి చైర్మన్ ఇచ్చారు. ఈ సందర్భంగా శనివారం శాసన మండలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసన మండలి విప్‌లు పల్లా రాజేశ్వర్ రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు.



వారంతా శుక్రవారమే వ్యక్తిగతంగా విచారణకు హాజరయ్యారని ఆయన తెలిపారు. రాములు నాయక్ అడ్వకేట్‌తో శుక్రవారం వచ్చి చైర్మన్‌ను కలిశారని ఆయన తెలిపారు. అయితే, వారు కూడా వాదనలు వినిపించారన్నారు. అందుకే అ నిర్ణయాన్ని రిజర్వ్ చేశారన్నారు. ఇక, మిగతా ఇద్దరు ఎమ్మెల్సీలకు శనివారం కూడా విచారణ చేశారు. అయితే, పార్టీ మారిన అ నలుగురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేయాలని టీఆర్ఎస్ పార్టీ తరపునా మా అడ్వకేట్ కూడా వాదనలు వినిపించారని పల్లా తెలిపారు. ముగ్గురు ఎమ్మెల్సీలకు సంబంధించిన సాక్ష్యాలు కూడా చైర్మన్‌కు ఇచ్చామన్నారు. వారు కాంగ్రెస్ కండువా కప్పుకోని కాంగ్రెస్‌లో చేరారు కాబట్టి వాళ్ళు పదవులకు అనర్హులు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరామని...తామంతా చైర్మన్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని పల్లా తెలిపారు.

జర్నలిస్టు అజీం కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదండరాం

హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు అజీం, అతని భార్య వనిత, వారి కుటుంబ సభ్యులను టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం...అ పార్టీ అధికార ప్రతినిధి యోగేశ్వర్ రెడ్డి, సహచర జర్నలిస్టు మిత్రులు వారిని పరామర్శించారు.



ప్రమాదం జరిగిన తీరును కోదండ రాం వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 9న కుటుంబ సభ్యులతో కలిసి ఆర్టీసీ బస్సులో వరంగల్ వేళ్తున్న ఐ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ (టీజేఎస్ పార్టీ బీట్) అజీం, అతని భార్య వనిత ప్రయాణించే బస్సును ఎదురుగా వచ్చె లారీ బలంగా డికొట్టింది. దీంతో వారికి తీవ్ర గాయలయ్యాయి. అ వేంటనే వారిని వరంగల్‌లోని అసుపత్రికి తరలించగా పరిస్థితి సిరియస్ ఉందని హైదరాబాద్‌లోని నిమ్స్ అసుపత్రికి తరలించారని అక్కడి డాక్టర్లు కోరినట్లు అజీం ...కోదండ రామ్‌కు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డా వారు త్వరగా కోలుకోవాలని కోదండ రాం అభిప్రాయపడ్డారు. నిమ్స్‌కు వచ్చిన కోదండ రాం అక్కడి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేంటనే వారికి మేరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. కోదండ రాం రాకతో నిమ్స్‌లో పని చేస్తున్న మలిదశ ఉద్యమకారులు, మాజీ నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు తదితరులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.

రజత్ కుమార్ ఆస్తులపై సీబీఐ విచారణ జరిపించాలె

- అసెంబ్లీ ఎన్నికలపై అన్నీ అనుమానాలే
- ఎన్నికల నిర్వహణలో కమిషన్ పూర్తిగా విఫలమైంది
- కోర్టులో ఇచ్చిన హామీలను ఈసీ తుంగలో తొక్కింది
- ఎన్నికల నిర్వహణ, అవకతవకలపై రాష్ట్రపతికి ఫిర్యాదు
- మీడియాతో చిట్‌చాట్‌లో టీజేఎస్ కోదండరాం



హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించటంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైందని కోదండ రాం ఆరోపించారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలపై నిర్వహణపై అనుమానులున్నాయని ఆయన మండిపడ్డారు. ఇటీవల తెలంగాణలో చోటు చేసుకున్న పరిణామాలు, ఎన్నికల ఫలితాలపై తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో మీడియాతో శనివారం కోదండరాం చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎన్నికల అధికారిపై జన సమితి అధ్యక్షుడు కోదండ రాం సంచలన వాఖ్యలు చేశారు. ఓటింగ్‌లో వచ్చిన ఓట్లు.. ఫలితాల్లో వచ్చిన ఓట్ల మధ్య చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహణలో విఫలమయ్యారని ఆరోపించారు. కోర్టులో ఇచ్చిన హామీలు కూడా ఎన్నికల కమిషనర్ తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో అవకతవకలపై ఈసీఐతో పాటు రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని కోదండ రాం పేర్కొన్నారు. ఓట్ల తొలగింపుపై ఎవరు బాధ్యత వహించాలని ఆయన నిలదీశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిపై రాష్ట్రపతికి,సీఈఓకు పిర్యాదు చేస్తామని దానిపై కేంద్రం తెలంగాణ ఎన్నికల అధికారిపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. ఎన్నికలకు ముందు రజత్ కుమార్ ఆస్తులు ఎన్ని?... ప్రస్తుతం ఆయనకున్న ఆస్తులపై కేంద్ర ఎన్నికల కమీషన్ దీనిపై ఖచ్చితంగా పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోదండ రాం ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు మార్చటానికి రాజకీయాలకతీతంగా ప్రజాసంఘాలు పోరాటం చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు సక్రమంగా జరపాలని..దీనిపై ప్రజా ఉద్యమాలు వచ్చే అవకాశముందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివద్ధికి కట్టుబడిన వారికి మద్దతు ఇస్తామని కోదండ రాం చెప్పారు. సర్పంచ్‌లకు శిక్షణ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించటం మంచి పరిణామమేనన్నారు. వారికి శిక్షణ మాత్రమే కాదు.. పంచాయతీలకు నిధులు విధులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిడి తెచ్చి పంచాయతీలను ఏకగ్రీవం చేయటం మంచి సంప్రాదాయం కాదన్నారు. రాజకీయ ఏకగ్రీవాలపై దష్టిపెట్టాలని ఎన్నికల సంఘాన్ని కోదండరాం కోరారు. తెలంగాణ జనసమితి కాంగ్రెస్‌లో విలీనం అవుతోందనేది పూర్తి అవాస్తమన్నారు. ఇక, ఇలాంటి బురద చల్లే నీచ సంస్క తి, తప్పుడు వార్తలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని ఎంపీ స్థానాల్లో పోటీ చేయాలనే అంశంపై చర్చలు నడుస్తున్నాయని చెప్పారు. ఇదిలా ఉంటే, బీసీ రిజర్వేషన్లపై కూడా కోదండరాం స్పందించారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించటం సరైంది కాదన్నారు. పంచాయతీ ఎన్నికలపై బీసీల రిజర్వేషన్లపై గట్టి ఉద్యమాన్ని నిర్మిస్తామని కోదండ రాం ఖరఖండిగా చెప్పారు. చిన్న చిన్న చదువులు చదువుకున్న నిరుద్యోగుల సమస్యకు పరిష్కారం వెతకాలన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో స్థానికులకే అవకాశాలు ఇవ్వాలన్న డిమాండ్ బలంగా ఉందన్నారు. ఏపీలో జరిగే ఎన్నికలకు వెళ్ళే తీరిక లేదన్నారు. తెలంగాణలో మేం చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. ఆంధ్ర ప్రజల అభివృద్ధిని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ ఆవశ్యకత వివరిస్తూ..గతంలో అనంతపురం నుంచి విశాఖ వరకు తిరిగామన్నారు. చీరాల చేనేత సమస్యలపై కూడా పోరాటం చేశామన్నారు. విశాఖ కాలుష్యం, ఏజెన్సీలో రేషన్ పంపిణీ వ్యవస్థపై గతంలో పోరాటం చేశామన్నారు. అ ప్రాంతంలో పోషకాహార లోపం చాలా ఉందని...దానిపై తామిచ్చిన రిపోర్ట్ కు పౌష్టికాహార సంస్థ విచారణ చేపట్టిందని ఆయన చెప్పారు.

గతంలో నమ్మకం, సిద్ధాంతం కోసం పార్టీలలో ఉండేవార ని ఇప్పుడు అలాంటి విలువలు లేవన్నారు. అప్పుడు ఎన్ని పార్టీలు వచ్చిన..ఎన్ని ఇబ్బందులు వచ్చిన పార్టీ మారే వారు కారని.. అలాంటివి ఎక్కడ కనబడడం లేదన్నారు. ఇప్పుడు బట్టలు మర్చినంత ఈజీగా పార్టీలు మారుస్తున్నారని.. కోదండరాం అన్నారు. ఇటివల ఎన్నికలకు ముందు పార్టీలుమారిన ఎమ్మెల్సీలపై చైర్మన్ స్వాతంత్ర్యంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఢిల్లీలో స్పీకర్ స్వతంత్రంగా ఉంటారని గుర్తు చేశారు. దేశ ప్రయోజనాల కోసం... స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న వాటిలో వర్సిటీ లకు పాలక మండళ్లు లేవన్నారు. పబ్లిక్ సంస్థలు పబ్లిక్ కోసం పని చేయాలని ఆయన సూచిం చారు. స్పీకర్ వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయా లని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రజా ప్రతి నిధులు పార్టీ మారినప్పుడు తీసుకున్న చర్యలు...అధికారం పార్టీలో ఉండి పార్టీ మారినప్పుడు వారిపై స్పీకర్ తీసుకోనే నిర్ణయం కీలకంగా మారనుందన్నారు. పార్టీతో టచ్‌లో ఉన్న వాళ్ళు సర్పంచ్‌కు పోటీ చేస్తున్నరని ఆయన చెప్పారు. రాజకీయాలలో ఏపార్టీ ఐన ఒకటే అనే భావన రావాలన్నారు. అప్పుడే, నమ్మిన సిద్దాంతాలు నెరవేరతాయన్నారు.

ఈ పంచాయతీ ఎన్నికల్లో మాపార్టీ తరుపున నామినేషన్లు వేస్తున్నారని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. సచివాలయాన్ని కాదని.. ఎక్కడ నుంచైనా పనిచేయెచ్చనే భావన నేటి పాలకుల్లో ఏర్పడిందన్నారు. ఇక, పార్టీ ఫిరాయింపుల పైనా తనదైన శైలీలో విరుచుకుపడ్డారు. కూటమి భవిష్యత్‌పై ఇప్పటి వరకూ చర్చలు జరగలేదన్నారు. కూటమిగా ఎంపీ ఎలక్షన్‌లోపోటీ చేయాలా వద్ద అనే విషయంపై పార్టీలో ఇంకా చర్చ జరగలేదని కోదండ రాం చెప్పారు. ఇప్పటి వరకు మాపార్టీ కార్యాచరణ మాకు ఉందన్నారు. కూటమిపై ఓటమిపై ఇప్పటికి చర్చ జరగలేదన్నారు. పోటీ విషయంపై చర్చ చేయలేదు..నిర్ణయం జరగలేదని చెప్పారు. ఈ మధ్యనే టీజేఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిందన్నారు.మెదక్,మహబూబ్ నగర్ మినహా సమీక్ష సమావేశాలు అన్ని జిల్లాలలో సమీక్ష సమవేశాలు జరిగాయని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై తమకు ఓ బలమైన కార్యాచరణ ఉంటుందని చెప్పారు. తెలంగాణలోని రైతులందరికి పట్టాలు అందించాలని కోదండరాం ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం అగ్ర కుల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి.. 50 శాతం దాటి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని కేంద్రం చెప్పినట్టే కదా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తగ్గించిన బీసీ రిజర్వేషన్లు 33 శాతం నుండి 22 శాతం తగ్గించడం.. పంచాయతీ ఎన్నికలతో పాటు రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీలపై కూడా ప్రభావం పడుతుందని కోదండరాం ఆరోపించారు. రిజర్వేషన్లు పెంచడంతోనే విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తు... కమిషన్ వేయాలన్నారు. అప్పుడే వారు తెచ్చిన రిజర్వేషన్లు సాధ్యం అవతాయన్నారు.

ప్రతి 5 కిలోమీటర్లకు కొనుగోలు కేంద్రం



- తెలంగాణలో ధాన్య సేకరణ విధానం భేష్
- వీడియోకాల్ ద్వారా రైతులతో మాట్లాడిన కేంద్ర ఆహార ప్రజాపంపిణీ శాఖ కార్యదర్శి
- రాష్ట్రంలో అమలవుతున్న ప్రజాపంపిణీ, ధాన్య సేకరణను పరిశీలించిన రవికాంత్
- పౌర సరఫరాల భవన్‌లో ఆకున్ సబర్వాల్‌తో రైతులు, అధికారులతో భేటీ



హైదరాబాద్, జనవరి 12, (మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ధాన్య సేకరణ విధానం చాలా బాగుందని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ కార్యదర్శి రవికాంత్ ప్రశంసించారు. రైతులకు కనీస మద్దతుధర లభించేలా వారికి అందుబాటులో ప్రతి ఐదు కిలోమీటర్లకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవు తున్న ప్రజాపంపిణీ, ధాన్య సేకరణ విధానాన్ని పరిశీలించేందుకు రవికాంత్ శనివారం రాష్ట్ర పర్యటనకు విచ్చెశారు. ఈసందర్భంగా ఆకున్ సబర్వాల్‌తో కలిసి రవికాంత్ పౌరసరఫరాల భవన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్.సి.ఐ) పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఖమ్మం,కొత్తగూడెం, సిద్ధిపేట, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తున్న రైతులతో వీడియోకాల్ ద్వారా మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు, రేషన్‌షాపుల్లో లబ్ధిదారులు ఐరిస్ ద్వారా సరుకులు తీసుకుంటున్న తీరును ప్రత్యేక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.అనంతరంఆయన పలువురు రైతులతో రవికాంత్ నేరుగా ఫోన్‌లో మాట్లాడుతూ...''గత ఏడాది కంటే ధాన్యం దిగుబడి ఎందుకు ఎక్కువగా వచ్చింది, కనీస మద్ధతుధర లభిస్తుందా? కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయా?, ధాన్యం విక్రయించిన తర్వాత ఎన్ని రోజులకు డబ్బులు మీఖాతాల్లోకి వస్తున్నాయి, ధాన్యం విక్రయల్లో ఏమైన సమస్యలు ఎదురవుతున్నాయా వంటి అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాల వల్ల రైతులకు కనీస మద్దతు ధర లభించడంతో పాటు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యం డబ్బులు సకాలంలో రైతుల ఖాతాలో జమ కావడం, ఐరిస్, బయోమెట్రిక్, రేషన్ పోర్టబిలిటీ వంటివి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నాయని రవికాంత్ ఈ సందర్భంగా వాఖ్యనించారు. గత ఏడాది ఖరీఫ్ కంటే ఈ ఏడాది ఖరీఫ్‌లో తెలంగాణ పౌరసరఫరాలశాఖ 208 శాతం అధికంగా ధాన్యాన్ని కొనుగోలుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన ప్రాజెక్టులు, సకాలంలో వర్షాలు, 24 గంటలు కరెంట్, రైతు బంధు వంటి పథకాలు రాష్ట్రంలో ధాన్యం దిగుబడికి ప్రధాన కారణాలని, గత ఏడాది 16 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయగా ఈ ఏడాది ఈ ఇప్పటి వరకు 38 లక్షల మెంట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిషనర్ అకున్ సబర్వాల్ రవికాంత్‌కి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల బకాయిలు, అలాగే మార్కెట్ రుసుం, ఆర్‌డిసెస్ కమిషన్ ఇతర అంశాలకు సంబంధించి ఎఫ్‌సిఐ నుంచి రావాల్సిన బకాయిలను తర్వతగతిన విడుదలయ్యేలా చూడాలి కోరారు. పోర్టబిలిటీ విధానాన్ని కూడా లబ్ధిదారులు భారీ ఎత్తున ఉపయోగించుకుంటున్నారని, గడిచిన పది నెలల్లో ఒక కోటి 13 లక్షల, 74 వేల 658 పోర్టబిలిటీ లావాదేవీలు జరిగాయని కమిషనర్ గారు రవికాంత్ ద ష్టికి తీసుకెళ్లారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ సరుకులు తీసుకోవడానికి కొంతమంది వ ద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని ద ష్టిలో పెట్టుకొని 16 జిల్లాల్లో 5186 రేషన్ షాపుల్లో ఐరిస్ విధానాన్ని అమల్లోకి తెచ్చామని, త్వరలో రాష్టవ్యాప్తంగా దీన్ని అమలు చేస్తామని తెలిపారు.

ఫోన్‌లో మాట్లాడిన రవికాంత్ కొందరు రైతులలో వీడియోకాల్ ద్వారా మాట్లాడి పలు విషయాలపై ఆరా తీశారు. భూపాలపల్లికి చెందిన మాల్లారెడ్డి అనే రైతు మాట్లాడుతూ...''మా పొలానికి దగ్గర సర్కార్‌వాళ్లు పెట్టిన కొనుగోలు కేంద్రం ఉంది. అక్కడ ధాన్యం తెచ్చి అమ్ముకుంటున్నామని చెప్పారు. క్వింటాల్‌కు రూ.1870లాగా కొన్నారు. నాలుగు రోజుల్లో మా బ్యాంకుల్లో డబ్బులు కూడా వచ్చాయి. ప్రభుత్వం పెట్టిన కేంద్రంలో అమ్మితేనే గిట్టుబాటు ధర వస్తుంది. తేమ శాతం 17లోపు ఉంటే వెంటనే కొనుగోలు చేస్తారు. తూకంలో కూడా తేడా ఉండదు''. అనంతరం వరంగల్‌కి చేందిన రహీమ్ రైతు మాట్లాడారు. ఈసందర్భంగా రవికాంత్‌తో మాట్లాడుతూ...''నాకు మూడు ఎకరాల పొలం ఉంది. కరెంట్ బాగా వస్తోంది. నీళ్లు వచ్చాయి. రైతు బంధు కూడా వచ్చింది. 12వేలు వచ్చాయి. పొలం సాగుకోసం ఈ పైసలు మాకు చాలా అక్కరకు వచ్చాయి. ఈ సారి బాగా పంటపడింది. మాకు ఈ సారి ఖనాపూర్‌లో కూడా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. 29 క్వింటాల్స్ అమ్మితే రూ.51వేలు వచ్చాయి. ఇక చివరగా కొత్తగూడనికి చేందిన భాస్కర్ రైతు కేంద్ర అధికారితో మాట్లాడుతూ...తాము ఈ రోజు ట్రాక్టర్‌లో వడ్లు తెచ్చాను, పంట బాగా పండింది, తేమ శాతం చెక్ చేశారని..15, 16 శాతం ఉందన్నారు. ధాన్యాన్ని కాంటాలో ఇప్పుడు వేస్తారు. ధాన్యాన్ని ఈ కేంద్రాల్లో అమ్మితెనే మాకు గిట్టుబాటు ధర వస్తుంది. ధాన్యం అమ్ముకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదని భాస్కర్ చెప్పారు. ఇక, మంచిర్యాల జిల్లాకు చేందిన రేషన్ లబ్ధిదారుడు వెంకటేష్‌తో మాట్లాడినట్లు అధికారులు తెలిపారు. ఐరిస్ మిషన్ ద్వారా బియ్యం తీసుకోవడం సులువుగా ఉందని చెప్పారు. సమయం కూడా కలిసివస్తోందని.. వేలిముద్రలు అరిగిపోవడం వల్ల ఈ పాస్ మిషన్‌లో వేలిముద్రలు పడక బియ్యం తీసుకోవడానికి ఇబ్బందిగా ఉండేదని ఆకున్ సబర్వాల్ తెచ్చిన కోత్త విధానంతో పలు సమస్యలు తీరాయని..దీంతో రేషన్ ప్రతి నెల తీసుకోంటున్నట్లు ఆయన చెప్పారు. ఇక, తాను ఈనెల కూడా బియ్యానికి వెళితే ఐరిస్‌తో తనకు అక్కడ ఒక నిమిషం కూడా పట్టలేదని కేంద్ర ఆహార ప్రజా పంపిణీ కార్యదర్శి రవికాంత్‌తో వినియోగదారుడు చెప్పిన తీరు ఆయనను ఆశ్చర్య పరచింది. దీంతో రవికాంత్ తెలంగాణ పౌర సరఫరాల పని తీరును ఆయన కోనియాడారు.

సెట్‌లన్నీ ఆన్‌లైన్‌లోనే

- సెట్ పరీక్ష తేదీలు విడుదల

అమరావతి, జనవరి 12: రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని సెట్ లను ఆన్ లైన్ లో నిర్వహిస్తున్నామని చెప్పారు. గతంలో పరీక్షల నిర్వహణ ఆలస్యం కావడం వల్ల ఇతర రాష్ట్రాలకు మన విద్యార్థులు వెళ్లిపోయేవారని, ఈసారి అలాకాకుండా చూస్తామన్నారు. మొత్తం ఏడు సెట్ లు ఆన్ లైన్ లో నిర్వహిస్తామని చెప్పారు. వివిధ సెట్‌ల తేదీలు ఇలా..

పరీక్ష పేరు	తేదీ	నిర్వహించే వర్సిటీ
ఏపీఈసెట్	ఏప్రిల్ 19	(అనంతపురం జేఎన్టీయూ)
ఏపీ ఐసెట్	ఏప్రిల్ 26	(ఎస్వీయూ)
ఏపీ పీజీసెట్	మే 1 నుంచి	(ఏయూ)
ఏపీ ఎడ్‌సెట్	మే 6	(ఎస్వీయూ)
ఏపీ లాసెట్	మే 6	(ఎస్కేయూ)
ఏపీ పీఈసెట్	మే 5 నుంచి	(నాగార్జున)
ఏపీ ఎంసెట్	ఏప్రిల్ 20 నుంచి	(కాకినాడ జేఎన్టీయూ)

మొత్తం ఓటర్లు 3.69 కోట్లు

- ప్రకటించిన ఎన్నికల కమిషన్

అమరావతి, జనవరి 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓటర్ల తుది జాబితాను ఎలక్షన్ కమిషన్ శనివారం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,69,33,091 కోట్లుగా తేల్చింది. వారిలో పురుషులు 1,83,24,588 కోట్లు, మహిళా ఓటర్లు 1,86,04,742 కోట్ల మంది ఉన్నారు. అలాగే థర్డ్ జెండర్స్ 3,761 వేల మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా 40,13,770 లక్షల మంది ఓటర్లు కలిగిన జిల్లాగా తూర్పుగోదావరి నిలవగా, అత్యల్పంగా విజయనగరంలో 17,33,667 లక్షల మంద్రి ఓటర్లు ఉన్నారు.

జిల్లాల వారీగా ఓటర్ల సంఖ్య...

శ్రీకాకుళం 20,64,330
విజయనగరం 17,33,667
విశాఖ 32,80,028
తూ.గో. 40,13,770
ప.గో. 30,57,922
క ష్ణా 33,03,592
గుంటూరు 37,46,072
ప్రకాశం 24,95,383
నెల్లూరు 22,06,652
కడప 20,56,660
కర్నూలు 28,90,884
అనంత 30,58,909
చిత్తూరు 30,25,222



పామాయిల్ రైతులను ఆదుకుంటాం

- అన్ని సమస్యలను పరిష్కరిస్తాం
- మంత్రి సోమిరడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, జనవరి 12: పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. రైతులును అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. నెల్లూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పామాయిల్ తోటల రైతులు సమస్యల పరిష్కారంపై మంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఎండీ డీకే సింగ్, ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, త్రిబుల్ ఎఫ్ కంపెనీ ఎండీ సంజయ్ గోయంకా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. ''రైతుల విషయంలో రాజీ లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నాం. పామాయిల్ రైతుల సమస్యలన్నింటిపై చర్చించాం.. రాష్ట్రంలో 4 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు జరుగుతోంది..దేశంలోనే 70 శాతం సాగు ఏపీలోనే ఉంది. గతంలో నెల్లూరు జిల్లాలో 7 వేల ఎకరాల్లో పామాయిల్ సాగు ఉండగా ఫ్యాక్టరీ పలు కారణాలతో పశ్చిమగోదావరి జిల్లాకు తరలిపోవడంతో ప్రస్తుతం 2,100 ఎకరాలకు తగ్గింది. స్థానికంగా ఫ్యాక్టరీ లేక రైతులు నష్టపోతుండటంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. ఫ్యాక్టరీని తిరిగి జిల్లాకు తీసుకువచ్చే అంశంపై చర్చించాం.. శాస్త్రవేత్తలను అందుబాటులో ఉంచడం, ఫీల్డ్ స్టాఫ్ నియామకం, కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు, రవాణా సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకుంటాం. ఓఈఆర్ ఒక శాతం తగ్గిందని రైతులు తెలిపిన నేపథ్యంలో రూ.65 కోట్లు త్వరలో విడుదల చేయబోతున్నాం. పశ్చిమగోదావరి జిల్లా పెద్దవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీ ఆధునికీకరణకు రూ.10 కోట్లు కేటాయించాం'' అని పేర్కొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తాం

- త్వరలోనే భూ సేకరణ
- మంత్రి ఆదినారాయణరెడ్డి

కడప, జనవరి 12: ఉక్కు ఫ్యాక్టరీపై అపోహాలొద్దు తొందర్లో రైతుల దగ్గర నుండి భూములు కొనుగోలు చేస్తామనిమంత్రి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. మైలవరం మండల పరిధిలోని యమ్. కంబాలదిన్నె గ్రామ సమీపంలో కడప ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని ఈరోజు ఉదయం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి,రాయలసీమ స్టీల్ కార్పొరేషన్ సీఎం డి.మధుసూదనరావు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో అపోహాలు తొలగిపో యే విధంగా ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించి నిజం చేయాలన్నదే నా ధ్యేయం అని అన్నారు.ఇందుకు భూసేకరణ ఎలా చేయాలి అన్న దానిపైన రెవిన్యూ అధికారులు మరియు కలెక్టర్ తో చర్చించామన్నారు. ఇందుకు రైతులు భూమి 400 ఎకరాలు,డికేటి భూమి 110 ఎకరాలకు ఎక్కడా కూడా సమస్య లేకుండా రైతులతో చర్చిస్తామన్నారు. రైతులు కూడా తమ భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఇక్కడ ఒక స్థానిక కమిటీ అన్ని వసతులు ఉన్నా కేంద్రం సహకరించక పోవడంతో అక్కడ ఒక లీగల్ అడ్వైజ్ కమిటీని వేసి సుప్రీంకోర్టు ను కూడా సంప్రదించాలన్నారు. అమరావతిని ఎలా లండన్ బెస్ట్ ఏజెన్సీ ద్వారా చేస్తున్నారో అలాగే ఇక్కడ కూడా ఒక మంచి ఏజెన్సీ ని ఏర్పాటు చేయాలన్నారు.ఈ విషయాన్ని ఏపీ ఎండీసీ వెంకయ్య చౌదరి కి తెలిపామన్నారు. స్టీల్ కార్పొరేషన్ తరుపున ప్రత్యేక ఏపీఎండీసీ వెహికల్ ఏర్పాటు చేయాలన్నారు.ఇక్కడ అన్ని రకాల వసతులు కల్పించేందుకు అందుబాటులో ఉందన్నారు .10 కిలోమీటర్ల దూరంలో గండికోట ప్రాజెక్టు నుండి నీటి సౌకర్యం కలదు. అలాగే దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ నుండి రైల్వే లైన్ కూడా కలదు. నలువైపులా చుట్టూ నాలుగు రహదారు లు ఉన్నాయని కూడా తెలిపారు . అలాగే తలమంచిపట్నం వద్ద నుండి 400 కేవీ సామర్థ్యం తో విద్యుత్ సౌకర్యం కూడా కలదని తెలియపరచారు. అన్నిరకాల వాహనాలు తిరిగేందుకు మార్గాలను పూర్తిగా పెద్ద స్థాయిలో అభివ ద్ధి చేపట్టాలన్నారు.ఒక వైపు పర్యాటక కేంద్రం,మరో వైపు ఈ ఉక్కు కర్మాగారం చేపట్టడం ద్వారా రైతులకు మంచి జరగడమేకాకుండా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి అన్నారు.సి.ఎం.డి మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి దీనిపై నిర్విరామంగా పర్యవేక్షణ జరుపుతున్నారన్నారు. స్పెషల్ డిసి 50 శాతం చైనా లో ఉందని అందుకు అక్కడకి అనుభవం గల బ ందం ద్వారా అక్కడ ఉపయోగించే సాంకేతికత, తక్కువ కాలంలోనే పూర్తి చేయుటకు మంచి ఏజెన్సీ తీసుకోవడం ద్వారా త్వరగా అభివ ద్ధి జరుగుతుందన్నారు. దీనిపై మంత్రి తప్పకుండా ముందుకు తీసుకపోవడంలో సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ మోహిదిన్,రూరల్ సిఐ ఉమామహేశ్వర రెడ్డి, మండల సర్వేర్ ఇంద్రజ, స్థానిక ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏపీకి హోదా రాకుంటే ఏపీలో అడుగు పెట్టను

- ఏపీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి సంచలనం
- రాహుల్ ప్రధాని అయితే తొలి సంతకం హోదాపైనే..

అనంతపురం, జనవరి 12 (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యాక ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే తాను రాష్ట్రంలో అడుగు పెట్టబోనని ఏపీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి అన్నారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఆయన ఈ సంచలన నిర్ణయ ప్రకటన చేశారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయిన తర్వాత ఏపీకి ప్రత్యేక హోదా అమలు చేసి తీరుతామన్నారు. తద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా అమలు చేయకపోతే తన జీవితంలో శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టనని, తన ఊరిలో కూడా అడుగు పెట్టనన్నారు. తన ఇల్లు, ఆస్తులన్నీ కూడా ఇక్కడే ఉన్నాయన్నారు. 62 ఏళ్లుగా అక్కడే జీవిస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కూడా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీనిచ్చిందన్నారు. కానీ ఇప్పటి వరకు ప్రత్యేక హోదా హామీ అమలు కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రత్యేక హోదాపై స్పందించారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదా దస్త్రంపై తొలి సంతకం చేస్తామని ప్రకటించారు.



జన్మభూమి- మాఊరు గ్రాండ్ సక్సెస్: చంద్రబాబు



అమరావతి, జనవరి 12: జన్మభూమి–మాఊరు గ్రాండ్ సక్సెస్ అయిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏ పని చేసినా ప్రభుత్వ భాగస్వామ్యంతో మంచి ఫలితాలొస్తాయన్నారు. రాష్ట్రంలో ఆరు సార్లు జన్మభూమి నిర్వహించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజలు పాల్గొన్నప్పుడే ఏ కార్యక్రమానికైనా సార్థకత వస్తుందని పేర్కొన్నారు. 2 వేల మంది ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నమవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల నుంచి సంత ప్తి వచ్చిందని, పారదర్శకంగా పనిచేయడం వల్లే జన్మభూమి కార్యక్రమంలో గొడవలు చేయాలనుకునేవారు ఏమీ చేయలేకపోయారని తెలిపారు. జన్మభూమిని పవిత్ర కార్యక్రమంగా తీసుకుని పనిచేశామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ''వయాడక్ట్ అనే భావన ఈ సారి బాగా పనిచేసింది. వయాడక్ట్ అనే కాన్సెప్ట్‌ను అన్నిస్థాయిల్లో అమలు చేయడానికి జన్మభూమి స్ఫూర్తినిచ్చింది. మండల స్థాయిలో 1,880 మొబైల్ బృందాలు పనిచేశాయి. లక్షా 28 వేల మంది అధికారులు జన్మభూమిలో పనిచేశారు. 10 రోజుల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాం. 12 లక్షలకుపైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశాం. పశు వైద్య శిబిరాలు కూడా నిర్వహించాం'' అని చంద్రబాబు తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

- హక్కుల సాధన కోసం త్వరలో సీఎం చర్చిస్తాను
- ముస్లి సాధికారత రాష్ట్ర సదస్సులో మంత్రి ఫారూఖ్
- పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున హాజరైన నేతలు

విజయవాడ, జనవరి 12: ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి హక్కులు సాధించుకునేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని రాష్ట్ర మైనార్టీ మంత్రి ఎన్.ఎం.డి.ఫారూఖ్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఫర్ ముస్లీమ్ రైట్స్ (ముస్లీం జేఏసీ) ఆధ్వర్యంలో గవర్నరుపేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన ముస్లీం సాధికారత రాష్ట్ర సదస్సులో మంత్రి ఫారూఖ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సదస్సు నిర్వాహకులు, ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఫర్ ముస్లిమ్ రైట్స్ కన్వీనర్, మాజీ న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్, మాజీ ఎంపీ నిజామోద్దీన్‌లు మైనార్టీల తరపున మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ముస్లింలకు చట్టసభల్లో స్థానం కల్పించాలని, శాసన సభ, రాజ్యసభ, మరియు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవులలో అధిక సీట్లు కేటాయిస్తూ వారిని గెలిపించే బాధ్యత ఆయా పార్టీలు తీసుకోవాలని, జస్టిస్ రంగనాధ మిశ్రా కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నేరుగా ఉద్యోగాలు సృష్టించి ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ సెక్కులర్, బీజేపీ వ్యతిరేక పార్టీ ముస్లింలకు అత్యధిక సీట్లు కేటాయించి గెలిపించే బాధ్యత తీసుకుంటుందో ఆ పార్టీకి మద్దతివ్వాలని తీర్మానిస్తూ ముస్లింలకు పిలుపునిస్తూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫారూఖ్ మాట్లాడుతూ న్యాయమైన హక్కుల సాధన కోసం ముస్లింలు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలకతీతంగా ఒకే వేదిక ద్వారా ఏకమవడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి ముస్లీం, మైనార్టీల హక్కులను సాధించుకుందామని అందుకు తనవంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముస్లీం మైనార్టీల కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హక్కుల సాధన కోసం ముస్లీం, మైనార్టీ నేతలతో కలిసి సీఎం చంద్రబాబుతో చర్చించేందుకు క షి చేస్తానన్నారు. కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ ఎం.డి.షరీఫ్ అహ్మద్, శాసనసభ విప్, కదిరి ఎమ్మెల్యే చాంద్ భాషా, గుంటూరు వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కె.నాగుల్‌మీరా, గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే జలీల్ ఖాన్, మాజీ ఎమ్మెల్యేలు మస్తాన్ వలి, గఫూర్, ఉర్దూ అకాడమి ఛైర్మన్ నౌమాన్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మునీర్ అహ్మద్, వైసీపీ తరపున ఎం.ఎస్.బేగ్, పీసీసీ కోఆర్డినేటర్, ఫోరమ్ కో-కన్వీనర్ ఎన్.అరిఫ్ అలి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్వహించిన ఈ సభలో పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ముస్లీం, మైనార్టీ నేతలు తరలిరావడం విశేషం.



వివేకానందుడు.. ఆదర్శప్రాయం

- యువత దృఢ సంకల్పానికి ప్రతిబింబం
- ప్రపంచ సవాళ్లకు భారత్ సమాధానం
- ఉపరాష్ట్రపతి వెంకన్యాయుడు ఉద్బోధ

హైదరాబాద్, జనవరి 12: స్వామి వివేకానందుడు భారతీయ సంస్క ృతికి ప్రతిరూపమని, యువత దృఢ సంకల్పానికి ప్రతిబింబమని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు తెలిపారు. జాతీయ యువదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఆయన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. వివేకానందుని బోధనలు అసాధారణమైనవని, కాలదోషం పట్టనివని, అవి అన్ని కాలాలాకు వర్తించే నిరంతర గంగాప్రవాహాలని తెలిపారు. భారతీయ సంస్క ృతిలో తాత్వికమైన, సమీకృతమైన, సార్వత్రికమైన లక్షణాలు ఉన్నాయని, ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారాలు ఇందులో ఉన్నాయని అన్నారు. వైవిధ్యమైన మతాలను, సాంస్క ృతిక నమ్మకాలను, వివిధ అభిప్రాయాలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చి, వివిధ అభిప్రాయాల మధ్య చక్కని వారధి నిర్మించిన ఘనత వివేకానందుని సొంతమని, వారి బోధనలను జీవితంలో ఆచరించడం ద్వారా ప్రజా జీవితాల్లో సానుకూలమైన మార్పులు సాధ్యమని అభిప్రాయపడ్డారు. 125 ఏళ్ళ క్రితం చికాగో సర్వమత సమ్మేళనంలో వివేకానందుని ప్రసంగం యావత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేసిందని, వారి వాక్పటిమ, నిజాయితీతో కూడిన సంభాషణ ప్రతి ఒక్కరినీ సమ్మోహితుల్ని చేసిందని ఉపరాష్ట్రపతి తెలిపారు. మహిళా సాధికారత, ఆత్మవిశ్వాసం, ధైర్యం లాంటి అంశాల గురించి వారి తెలియజేసిన సూక్తులు యువతకు ఆదర్శనీయమని, మనిషి శరీరం ధరించినప్పుడు సాక్షాత్తు భగవంతుడైనా బాధలను అనుభవించి తీరాలన్న వారి మాటలను ఆదర్శంగా తీసుకుని వారు చెప్పినట్లు దృష్టిని బాధలపై కాకుండా, పరిష్కారం మీద ఉంచాలని తెలిపారు. ఆధునిక యువత అద్భుతాలు సాధించగలని వివేకానందుడుడు మనసా వాచా, కర్మణా నమ్మారని, యువశక్తిని ప్రపంచానికి తెలియజేసిన వారి జీవితం యువతకు ఆదర్శనీయమని తెలిపారు. వివేకానందుని సందేశాలు సూటిగా యువత హృదయాన్ని తాకుతాయని, ముప్పైతొమ్మిదేళ్ళ వయసులో తనువు చాలించిన వివేకానందుడు సంపూర్ణంగా భారతీయ యువత మనసుల్ని ప్రతిబింబించారని తెలిపారు. వివేకానందుని మాటలను ఆచరణలో పెట్టడం ద్వారా జీవితంలో యువత మరింత ఎత్తుకు ఎదగాలని వెంకయ్యానాయుడు ఆకాంక్షించారు.



వివేకానందుడు స్ఫూర్తి

- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు, జనవరి 12: నెల్లూరు ఆదిత్యనగర్ లో ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుదిశలా చాటిన స్వామీ వివేకానంద జన్మదినమైన ఈ రోజును ఏటా జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. యువతకు ఆయన బోధనలు స్ఫూర్తిదాయకం. వివేకానందుడి ప్రసంగాలకు మహానుభావులెందరో ముగ్ధులయ్యారు. వివేకానందుడి గ్రంథాల్ని క్షుణ్ణంగా చదివిన తర్వాత మాత దేశంపై తనకున్న ప్రేమ వెయ్యి రెట్లు ఎక్కువైందని గాంధీజీ చెప్పడం స్వామీజీ గొప్పతనానికి నిదర్శనం. భారతదేశానికి పునర్వైభవం యువకుల వల్లే సాధ్యమన్నది స్వామి వివేకానందుడి అభిప్రాయం..దానిని సాకారం చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది అని అన్నారు.

వివేకానందుడి బాటలో సాగుదాం

- ఆయన అందరికీ ఆదర్శం.. వైసీపీ నేత సుధాకర్‌బాబు

అమరావతి, జనవరి 12: వివేకానందుడి ఆదర్శకంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి టిజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. '' ఈరోజు వివేకానందుడి జయంతి. అందరికీ యువజనోత్సవ శుభాకాంక్షలు. ఇనుప కండరాలు.. ఉక్కు నరాలు.. వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి కావాలి అని వివేకానంద చెప్పారు. ఒకవైపు 70 ఏళ్ళ వయసులో ఒదిగిపోయే సూర్యుడులా.. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకుంటూ ఏమీ చేయలేని చేష్టలుడిగిన ముఖ్యమంత్రి.. మరోవైపు నాలుగు పదుల వయసు ఉన్న నవ యువ నాయకుడు, వివేకానంద గారు చెప్పిన లక్షణాలన్నీ పుణికిపుచ్చుకుని తాడిత, పీడిత ప్రజలకు నేనున్నా అని భరోసా ఇచ్చిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి గారు. మరోవైపు పిశాచుల్లా.. పందికొక్కుల్లా.. తెగ బలిసిన ఎద్దుల్లా.. దళిత కాలనీల మీద, పేదల మీద.. అధికార పార్టీ నేతలు దాడులు చేస్తుంటే.. ఇంకోవైపు పేదలకు, సామాన్యులకు త్వరలో రాజన్న రాజ్యం ద్వారా తేబోతున్నానని తన పాదయాత్ర ద్వారా భరోసా ఇచ్చారు జగన్ గారు. ఒక గుంపును పక్కన పెట్టుకొని జగన్ గారిపై నీలాపనిందలు వేసి, ఆయన స్థాయిని తగ్గించాలని చూసే చంద్రబాబు నాయుడుకు, ఆయన భౌబౌ గ్యాంగుకు మా సమాధానం ఒక్కటే. ఈరోజు జగన్ గారి పాదయాత్ర వల్లే.. ఈరోజు చంద్రబాబు అండ్ గ్యాంగ్ వణికిపోతూ.. జగన్ గారు నవరత్నాల్లో చెప్పిన పథకాలను అమలు చేస్తానంటున్నాడు. మొద్దు నిద్రపోతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని తన పాదయాత్ర ద్వారా జగన్ మోహన్ రెడ్డి గారు ఉలిక్కిపడేలా చేశారు.



ఆప్ నేత మీరా సన్యాల్ మృతి

- కేన్సర్‌కు రెండేళ్లుగా చికిత్స
- కేజ్రీవాల్ సహా పలువురి సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 12: ప్రముఖ బ్యాంకర్‌గా ఉంటూ.. తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన మీరా సన్యాల్ (57) కేన్సర్‌తో మరణించారు. గత రెండేళ్లుగా ఆమె కేన్సర్ చికిత్స తీసుకుంటున్నారు. తమ పార్టీ నాయకురాలు మీరా సన్యాల్ ఇక లేరన్న విషయాన్ని చెప్పడానికి చాలా చింతిస్తున్నానని ఆమ్ ఆద్మీ పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు ప్రీతి శర్మ మీనన్ ఓ ప్రకటనలో తెలిపారు. అంత అద్భుతమైన, హుందాగా ఉండే వ్యక్తిని తాను వేరెవ్వరినీ కలవలేదన్నారు. మీరా సన్యాల్ మరణించిన విషయం తెలియగానే పార్టీ వర్గాల నుంచి సంతాప సందేశాలు వెల్లువెత్తాయి. ఈ విషయం తెలిసి చాలా బాధపడుతున్నానని, తన ఆవేదన వ్యక్తం చేయడానికి పదాలు లేవని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. మీరా సన్యాల్ ఇక లేరన్న విషయం తెలిసి చాలా బాధ పడుతున్నానని మనీష్ సిసోదియా అన్నారు. దేశం మంచి ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. రాయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్లండ్‌లో భారతదేశానికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉంటూ.. మీరా సన్యాల్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ ముంబై స్థానం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ నాయకుడు మిళింద్ దేవరా చేతుల్లో ఓడిపోయారు. ప్రముఖ సంఘ సంస్కర్తగా గుర్తింపు పొందిన ఆమె.. ''ద బిగ్ రివర్స్: హౌ డీమానిటైజేషన్ నాక్డ్ ఇండియా ఔట్'' అనే పుస్తకం కూడా రాశారు.



నవాజ్ ఆరోగ్యం విషమం

- వైద్యులను అనుమతించని జైలు అధికారులు
- నవాజ్ షరీఫ్ కుమార్తె మరియం ఆరోపణలు


ఇస్లామాబాద్, జనవరి 12: అవినీతి ఆరోపణలతో ప్రస్తుతం జైలుశిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు నవాజ్ షరీఫ్ ఆరోగ్యం విషమించిందని, అయినా ఆయనకు వైద్య పరీక్షలు చేసేందుకు గుండెవైద్య నిపుణులను లాహోర్ జైల్లోకి అనుమతించడం లేదని నవాజ్ కుమార్తె మరియం నవాజ్ ఆరోపించారు. లాహోర్‌లోని కోట్ లఖ్‌పత్ జైల్లో నవాజ్ షరీఫ్ ఏడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నారు. అల్ అజీజియా స్టీల్ మిల్స్ అవినీతి కేసులో ఆయనకు శిక్ష పడింది. ఆయనకు చేతుల్లో నొప్పి వచ్చిందని, అది చాలావరకు ఆంజినా అయ్యే ప్రమాదం ఉందని మరియం అన్నారు. అయితే, జైలు వైద్యులు షరీఫ్‌ను పూర్తిగా పరీక్షించారని, ఆయన ఆరోగ్యం భేషుగ్గా ఉందని జైలు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. మరియం మాత్రం తన తండ్రికి గుండెవైద్య నిపుణులతో పరీక్షలు చేయించాల్సి ఉన్నా జైలు అధికారులు అనుమతించడం లేదని ట్విట్టర్‌లో తెలిపారు. ఆయన ఆరోగ్యం గురించి పూర్తిగా తెలిసిన వైద్యులతో తన తండ్రికి పరీక్షలు చేయించాలని కోరారు. మూడేళ్ల క్రితం నవాజ్‌షరీఫ్‌కు లండన్‌లో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్స జరిగింది. తన తండ్రి ఆరోగ్యం చాలా సంక్లిష్టంగా ఉంటుందని, అందువల్ల ఆయనకు ప్రత్యేక ఆరోగ్య రక్షణ అవసరమని ఆమె అన్నారు. తన తండ్రిని రెండు రోజుల క్రితం ఆమె జైల్లో చూసి వచ్చారు. తన అన్నకు ఏమైనా అయితే మాత్రం అందుకు ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్, పంజాబ్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పీఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షాబాజ్ షరీఫ్ హెచ్చరించారు. జైలు అధికారులు వెంటనే షరీఫ్ వ్యక్తిగత కార్డియాలజిస్టును ఆయనకు పరీక్షలు చేసేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు.



పారిస్‌లో పేలుడు

పారిస్, జనవరి 12: ఫ్రాన్స్ రాజధాని పారిస్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. 9వ అరోన్‌డిస్‌మెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. పేలుడు కారణంగా అక్కడి భవనాలు ధ్వంసమయ్యాయి. పరిసర ప్రాంతాలు భీతావహంగా మారాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే.. ఎవరైనా ప్రాణాలు కోల్పోయారా అనే విషయం తెలియాల్సి ఉంది. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదు. పేలుడుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ప్రజలెవరూ ఘటనా స్థలం వైపు రావొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రమాదం జరిగిన భవనంలోని ఓ బేకరీలో గ్యాస్ లీకై పేలుడు సంభవించినట్లు పోలీసులు చెబుతున్నారు.

ఈబీసీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ, జనవరి 12: ఈబీసీల రిజర్వేషన్ల బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. ఈబీసీలకు 10శాతం రిజర్వేషన్లపై గెజిట్ విడుదలైంది. విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణాల పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఇటీవల లోక్‌సభ, రాజ్యసభ 2/3వంతు మెజార్టీతో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన విషయం తెలిసిందే. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మార్గం సుగమమైంది.



- చేతులు కలిపిన బీఎస్పీ-ఎస్పీ
- మోదీ ఓటమే లక్ష్యంగా జట్టు
- యూపీ రాజకీయాల్లో సంచలనం



25 ఏళ్ల తర్వాత మళ్లీ పొత్తు

లఖ్‌నవు, జనవరి 12: బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ), సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ) మళ్లీ 25 ఏళ్ల తర్వాత కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. నాడు అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తే.. నేడు లోక్ సభ ఎన్నికల్లో కలిసి బరిలోకి దిగారు. 1993లో కాన్షీరామ్, ములాయం సింగ్ లు సంయుక్తంగా ఎన్నికల్లో పోటీ చేశారు. 1993 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ కలిసి పోటీ చేయగా 176 సీట్లు వచ్చాయి. భారతీయ జనతా పార్టీకి 177 స్థానాలు వచ్చాయి. అయితే మెజార్టీకి 213 సీట్లు(ఉత్తరాఖండ్ ఏర్పాటుకు ముందు మొత్తం 424 సీట్లు) అవసరం కాగా జనతాదళ్ 27, కాంగ్రెస్ 28, వామపక్షాలకు వచ్చిన 4 సీట్ల మద్దతుతో ఎస్పీ, బీఎస్పీలు కలిసి ములాయం సింగ్ యాదవ్ నేత త్వంలో తొలి, చివరి సంకీర్ణ సర్కార్ ను ఏర్పాటు చేశాయి. అయితే మాయావతి, ములాయం మధ్య ఏర్పడిన విభేదాలతో ఈ ప్రభుత్వం 1995 జూన్ లో(ఏడాదిన్నరకే) కూలిపోయింది. ఇక 1996 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన అనంతరం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ - బీఎస్పీ మధ్య పొత్తు కుదిరింది. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు పీవీ నరసింహారావు, బీఎస్పీ నేత కాన్షీరాంతో మాట్లాడి పొత్తు కుదుర్చుకున్నారు. 1993 ఎన్నికల్లో ఎస్పీ- బీఎస్పీ పొత్తుతో ప్రభుత్వ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. 1996 ఎన్నికల్లో బీఎస్పీ 296 స్థానాల్లో పోటీ చేయగా 67 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 126 సీట్లకు పోటీ చేసి 33 సీట్లను గెలిచింది. భారతీయ జనతా పార్టీ 174 సీట్లతో మొదటి స్థానంలో నిలవగా, 110 సీట్లతో ఎస్పీ రెండో స్థానంలో నిలిచింది. మొత్తానికి బీఎస్పీ చివరికి బీజేపీ మద్దతుతో మాయావతిని రెండోసారి సీఎం పీఠంపై కూర్చున్నారు. అప్పట్నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ తో బీఎస్పీ పొత్తు పెట్టుకోలేదు. ఇక 1993లో ఎస్పీ - బీఎస్పీ కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయగా, మరోసారి ఇప్పుడు ఒక్కటై లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓటమే లక్ష్యంగా దశాబ్దాల వైరుధ్యాన్ని పక్కన్న పెట్టి ఎస్పీ, బీఎస్పీలు చేతులు కలిపిన విషయం తెలిసిందే. దీనిపై వారు వివరణ ఇస్తూ చెరో 38 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు శనివారం ఉమ్మడి ప్రకటన ద్వారా ప్రకటించారు. ముందునుంచి అనుకున్న విధంగానే కాంగ్రెస్‌కు కూటమిలో స్థానం కల్పించలేదు. కానీ ప్రస్తుతం రాహుల్, సోనియా ప్రాతినిథ్యం వహిస్తున్న అమేథి, రాయబరేలి స్థానాలను వారికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కాగా 26ఏళ్ల అనంతరం ఎస్పీ, బీఎస్పీలు చేతులుకపడం విశేషం.

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాజ్ వాదీ పార్టీ(ఎస్‌పీ), బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) అధినేతలు, మాజీ సీఎంలు మాయవతి, అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. శనివారం విలేకరులతో జరిగిన సమావేశంలో భాగంగా లోక్‌సభ సీట్ల పంపకంపై అనుసరించే విధానాలను తెలిపారు. బీజేపీని ఓడించాలనే ఏకైక లక్ష్యం, ప్రజలకు మేలు చేయాలనే తలంపుతోనే చరిత్రాత్మక పొత్తుకు సిద్ధపడినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కోసం అమేథీ, రాయ్‌బరేలీ స్థానాల్లో పోటీచేయబోమని.. అయితే వారితో పొత్తు పెట్టుకునే ఆలోచన మాత్రం లేదని స్పష్టం చేశారు. తమ పార్టీతో పొత్తుకు అంగీకరించినందుకు బీఎస్పీ అధినేత్రి మాయవతికి అఖిలేశ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఇరుపార్టీలు చెరో 38 స్థానాల్లో పోటీ చేస్తాయని వెల్లడించారు. ఆర్‌ఎల్డీ పార్టీకి రెండు సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం లేదని, అందుకే పొత్తు విషయమై వారితో చర్చించలేదని వ్యాఖ్యానించారు. గతంలోనూ ఎస్పీ-బీఎస్పీ కలిసి పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

వారి పొత్తుతో మాకే లాభం: యోగి



రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) కుదుర్చుకున్న పొత్తుపై ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మాయావతి నేతత్వంలోని బీఎస్పీ, అఖిలేశ్ యాదవ్ నాయకత్వంలోని ఎస్పీ తమ ఉనికి కోసమే ఏకమయ్యాయని ఆరోపించారు. ప్రజలకు ఈ పార్టీల గురించి బాగా తెలుసునని, తగిన విధంగా ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు.(ఎస్పీ- బీఎస్పీ పొత్తు ఖరారు) ''తమ ఉనికిని కాపాడుకోవడానికే ఈ ప్రయత్నం. అంతకన్నా మరేమీ లేదు. వారి పొత్తు మాకే(బీజేపీ) లాభాన్ని చేకూరుస్తుంది. ప్రజలకు తెలుసు అసలు నిజాలేమిటో, అందుకు అనుగుణంగా ఓట్లు వేస్తారు. బీజేపీ 2014లో సాధించిన స్థానాలక కన్నా ఎక్కువ స్థానాలను 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలుస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కూటమికి 73 స్థానాలు లభించాయి. 2019ఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీలు కలిసి బరిలోకి దిగనున్నాయి. ఇరుపార్టీలు చెరో 38 స్థానాల్లో, ఆర్ఎల్డీ రెండు స్థానాల్లో పోటీకి దిగనున్నాయి. కాంగ్రెస్ కోసం అమేథీ, రాయ్‌బరేలీ స్థానాల్లో పోటీచేయబోమని ప్రకటించారు.

పొత్తును స్వాగతించిన మమతాబెనర్జీ



ఎస్పీ, బీఎస్పీల మధ్య కుదిరిన సీట్లు ఒప్పందంపై ఎన్డీయేతర పార్టీల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాయవతి, అఖిలేష్ యాదవ్‌ల చారిత్రక ప్రకటనను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ సీఎం, త ణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఈ మేరకు ట్విటర్ ద్వారా వారికి అభినందనలు తెలిపారు. అలాగే ఆర్జేడీ నేత, బిహార్ ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్ కూడా మాయా,యాదవ్ కూటమిపై స్పందించారు. యూపీలో ఏర్పడిన కూటమితోనే బీజేపీ పథనం ప్రారంభమవుతుందంటూ తేజస్వీ వ్యాఖ్యానించారు.

మోదీ, అమిత్ షాకు నిద్రలేని రాత్రులే

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రత్యామ్నాయం కోసం యూపీ ప్రజలు ఎదురుచూస్తున్నారనీ, అందుకే బీఎస్పీ- ఎస్పీ చరిత్రాత్మక పొత్తుకు సిద్ధపడ్డాయని మాయవతి అన్నారు. రెండు జాతీయ పార్టీలు యూపీ ప్రజలను మోసం చేశాయని పేర్కొన్నారు. అందుకే కొత్త రాజకీయ విప్లవానికి తాము నాంది పలికామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం తమ రెండు పార్టీలు కృషి చేస్తాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనతో పట్ల దేశ ప్రజలంతా విసుగు చెందారని.. ముఖ్యంగా రైతులు, నిరుద్యోగుల్లో ఎన్డీయే ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి ఉందని పేర్కొన్నారు. వీరంతా కలిసి ఎన్నికల్లో మోదీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇకపై మోదీ, అమిత్ షాలు నిద్రలేని రాత్రులు గడపాల్సి ఉంటుందని మాయావతి వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికల స్ఫూర్తితో గెలుపు సాధించి తీరతామని ధీమా వ్యక్తం చేశారు.

పొత్తు.. ఫైనల్ కాకపోవచ్చు: చిదంబరం



ఉత్తరప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ కలిసి పోటీ చేస్తున్నట్టు శనివారంనాడు లక్నోలో జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో అఖిలేష్ యాదవ్, మాయావతి అధికారికంగా ప్రకటించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి.చిదంబరం స్పందించారు. బహుశా అదే వారి చివరిమాట కాకపోవచ్చని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ పొత్తులపై ఎస్పీ, బీఎస్‌పీ పునరాలోచించే అవకాశాలుండొచ్చని చిదంబరం అభిప్రాయపడ్డారు. విశాల దృక్పథంతో కూడిన అసలు సిసలైన కూటమి ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడాల్సి ఉంటుందన్నారు. తప్పనిసరైతే కాంగ్రెస్ సొంత బలంతోనే యూపీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని చిదంబరం స్పష్టం చేశారు.

అలోక్‌పై హడావుడి నిర్ణయం

- ఆయనకు వ్యతిరేకంగా ఆధారాల్లేవు
- మాజీ జస్టిస్ పట్నాయక్ సంచలనం



న్యూఢిల్లీ, జనవరి 12: సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మ అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు లేవని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏకే పట్నాయక్ వెల్లడించారు. ఆలోక్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై కేంద్ర నిఘా సంస్థ(సీవీసీ) చేపట్టిన విచారణను పర్యవేక్షించిన పట్నాయక్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. సుప్రీంకోర్టు సూచన మేరకు పట్నాయక్ ఆ దర్యాప్తును పర్యవేక్షించారు. ఆలోక్ అవినీతికి పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నేత త్వంలోని కమిటీ 'చాలా హడావుడిగా' నిర్ణయం తీసుకుందని పట్నాయక్ అన్నారు. సీబీఐ ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ అస్థానా ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగానే ఆలోక్‌పై దర్యాప్తు జరిగిందని పట్నాయక్ వెల్లడించారు. అయితే సీవీసీ నివేదికలోని నిర్ధారణలు తనవి కావని తెలిపారు. సీవీసీ తనకు అందజేసిన నివేదికపై అస్థానా సంతకం ఉందని, అయితే అది తన సమక్షంలో పెట్టలేదని పేర్కొన్నారు. తాను కేవలం దర్యాప్తును పర్యవేక్షించానని, సహజ న్యాయ సూత్రాలకు సంబంధించిన విషయాలను, ఇతర విధానపరమైన నిబంధనలను పరిశీలించానని వివరించారు. సీబీఐ డైరెక్టర్‌గా పనిచేసిన ఆలోక్‌పై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేత త్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ ఆయనను అగ్నిమాపక శాఖ డీజీగా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో మనస్తాపానికి గురైన ఆలోక్ కొత్త బాధ్యతలు చేపట్టకుండానే పదవీ విరమణ చేశారు. కమిటీ తీరును తీవ్రంగా తప్పుపట్టారు.

ఆ ఎన్‌కౌంటర్లు నకిలీవే

- గుజరాత్ ఎన్‌కౌంటర్లపై సంచలన నివేదిక


న్యూఢిల్లీ, జనవరి 12: ప్రాథమిక సాక్ష్యాధారాల ప్రకారం గుజరాత్‌లో జరిగిన 17 ఎన్‌కౌంటర్లలో 3 ఎన్‌కౌంటర్లు నకిలీవేనంటూ దర్యాప్తు బృందం తేల్చింది. ఈమేరకు 229 పేజీల నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సమీర్ ఖాన్, కాసం జాఫర్, హాజి హాజి ఇస్మయిల్ అనే ముగ్గురు వ్యక్తులు కస్టడీలోనే ప్రాణాలు పోగొట్టుకున్నట్టు నివేదిక వెల్లడించింది. గుజరాత్‌లో 2002 నుంచి 2006 మధ్యకాలంలో జరిగిన 17 ఎన్‌కౌంటర్లపై జస్టిస్ హెచ్ఎస్ బేడీ దర్యాప్తు జరిపారు. సుప్రీంకోర్టు మాజీ జడ్జి అయిన బేడీ నేతృత్వంలో మానిటరింగ్ కమిటీ గత ఏడాది ఫిబ్రవరిలో సీల్డ్ కవర్‌లో నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. కాగా ఈ రిపోర్టు విషయంలో గోప్యతను పాటించాలంటూ గుజరాత్ ప్రభుత్వం కోర్టుకు చేసిన విజ్ఞప్తిని ప్రధాన న్యాయమూర్తి రంజన్ గోగోయ్ తిరస్కరించారు.

కుంభమేళాలో 'కిన్నర్ అఖాడా'!

ప్రయాగరాజ్, జనవరి 12: కుంభమేళాలో 'కిన్నర్ అఖాడా' ప్రారంభమైంది. లింగమార్పిడి చేసుకున్నవారిని కలుపుకుని వెళ్లేందుకే ఈ అఖాడా సంప్రదాయాన్ని మొదలుపెట్టినట్టు ప్రధాన పూజారి లక్ష్మినారాయణ త్రిపాఠీ వెల్లడించారు. స్త్రీ, పురుష లింగానికి చెందని వారు మరో అడుగు ముందుకు వేసేలా ఇది దోహదపడుతుందన్నారు. స్త్రీ-పురుష లింగానికి అతీతంగా ఈ అఖాడా ఉండనున్నట్టు వెల్లడించారు. కుంభమేళాలో పాల్గొనడం అత్యంత ఆనందాన్ని ఇచ్చిందన్నారు. జనజీవన స్రవంతిలో తమను కలుపుకున్నట్టు భావిస్తున్నట్టు వివరించారు. అయితే సమాజంలోని అన్ని రంగాల్లో తమ పోరాటం ఇంకా సాగుతున్నట్టు చెప్పుకొచ్చారు. కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు గత రెండేళ్లుగా తాము సన్నాహకాలు మొదలుపెట్టినట్టు, భక్తులు కూడా తమకు సహకరిస్తున్నట్టు అఖాడా వెల్లడించింది. మొదట్లో అఖాఢాకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఇప్పుడు ఎటువంటి వ్యతిరేకత లే దని, అన్ని ఆటంకాలను తాము అధిగమించినట్టు అఖాడా మీడియాకు వివరించింది.

ఈ ఎన్నికలు.. పానిపట్టు యుద్ధం

- పార్టీ విజయం దేశానికి కీలకం
- మోదీకి ఇంతవరకు ఎదురులేదు
- 1987 నుంచి ఒక్కసారీ ఓడలేదు
- ఈసారీ అధికారంలోకి తీసుకురండి
- బీజేపీ కార్యకర్తలతో అమిత్ షా



న్యూఢిల్లీ, జనవరి 12: రాబోయే లోక్‌సభ ఎన్నికలు మూడో పానిపట్టు యుద్ధం లాంటివని బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా అన్నారు. మరాఠాలకు, అఫ్ఘాన్ సైన్యానికి 1761లో జరిగిన యుద్ధాన్ని ఆయన ఉదహరించారు. ఈ ఎన్నికలు సిద్ధాంతల నడుమ పోరాటమని, దేశానికి కూడా ఈ ఎన్నికల ఫలితాలు చాలా ముఖ్యమని చెప్పారు. పార్టీ సదస్సులో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ప్రతిపక్షాలు తలపెట్టిన మహా కూటమిని ఘాటుగా విమర్శించారు. వాళ్లందరికీ కలిపి ఒక నాయకుడు గానీ, ఒక విధానం గానీ లేవని.. కేవలం అధికార కాంక్షతోనే దగ్గరయ్యారని అన్నారు. అయోధ్యలో వీలైనంత త్వరగా రామాలయం కట్టాలని బీజేపీ అనుకుంటోందని ఆయన చెప్పగానే వేలాది మంది పార్టీ కార్యకర్తలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీయే అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష కూటమిలో ఉన్న ప్రతి పార్టీని బీజేపీ 2014లో ఓడించిందని, మరోసారి భారీ మెజారిటీతో తాము అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఓటమి ఎరుగని ధీరుడని, తనకు ఆయన 1987 నుంచి తెలుసని.. ఆయన నేతృత్వంలో ఇప్పటివరకు ఒక్క ఎన్నికలో కూడా పార్టీకి ఓటమి అన్నది ఎదురుకాలేదని చెప్పారు. మోదీ రూపంలో బీజేపీకి ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన, దూరదృష్టిగల, పారదర్శకుడైన, కష్టపడే నాయకుడు దొరికారని.. ప్రతిపక్షంలో ఆయనకు సరితూగేవాళ్లు ఎవరూ లేదరని చెప్పారు. బీజేపీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని సమావేశానికి హాజరైన వేలాదిమంది కార్యకర్తలతో అమిత్ షా ప్రతిజ్ఞ చేయించారు. దాదాపు గంటసేపు ప్రసంగించిన అమిత్ షా.. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, కాంగ్రెస్ మీద విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ప్రస్తుతం ఒక అవినీతి కేసులో బెయిల్ మీద బయట ఉన్నారని, వాళ్లా ప్రధానమంత్రిని విమర్శించేదని మండిపడ్డారు. శివాజీ నాయకత్వంలో మరాఠాలు దేశంలోని వివిధ ప్రాంతాలను విడిచించారని, 113 యుద్ధాలు గెలిచారని, కానీ 1761లో మూడో పానిపట్టు యుద్ధంలో మాత్రం ఓడిపోయారని చెప్పారు. యూపీలో ఈసారి 50 శాతం ఓట్లు సాధించే దిశగా బీజేపీ వెళ్తోందని, 2014లో అక్కడ 73 స్థానాలు సాధించగా ఈసారి కనీసం 74 సాధించాలని చెప్పారు.

నళిని చిదంబరానికి ఊరట

- ఆమెను తక్షణం అరెస్టు చేయొద్దు
- మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు

చెన్నై, జనవరి 12: శారదా చిట్ ఫండ్ కేసులో మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి పి.చిదంబరం భార్య నళిని చిదంబరానికి మద్రాసు హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో సీబీఐ అరెస్టు నుంచి కోర్టు శనివారంనాడు తాత్కాలిక రక్షణ మంజూరు చేసింది. పశ్చిమబెంగాల్ పరిధిలోకి వచ్చే కోర్టు నుంచి రెగ్యులర్ ముందస్తు బెయిల్ పొందేంత వరకూ ఈ తాత్కాలిక రక్షణ ఉంటుంది. నళిని చిదంబరం దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ విజ్ఞప్తిపై జస్టిస్ జీకే ఇళాంతిరైయన్ ఈ తాత్కాలిక ఉత్తర్వు ఇచ్చారు. నాలుగు వారాల పాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి, ఎగ్మోర్‌లోని చీఫ్ జ్యుడిషియల్ కోర్టు ముందు లొంగిపోయి, తగిన ష్యూరిటీలు ఇచ్చిన తర్వాత రెగ్యులర్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం పశ్చిమబెంగాల్ కోర్టును సంప్రదించాలని పేర్కొన్నారు. చిట్ ఫండ్ కుంభకోణంలో శారదా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నుంచి నళిని చిదంబరం రూ.1.4 కోట్లు అందుకున్నట్టు ఆరోపిస్తూ కోల్‌కతా కోర్టులో సీబీఐ శుక్రవారంనాడు ఛార్జిషీటు దాఖలు చేసింది. దాంతో ఆమె ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు.

మహేష్‌తో బోయపాటి?



'వినయ విధేయ రామ' చిత్రంతో పరాజయాన్ని చవిచూసిన దర్శకుడు బోయపాటి శ్రీను.. మహేష్‌బాబుతో ఓ సినిమా చేసే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. 'వినయ విధేయ..' ఫలితాన్ని చూసిన మహేష్ .. బోయపాటికి అవకాశం ఇస్తారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉంటే మహేష్ ప్రస్తుతం 'మహర్షి' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ సినిమా తర్వాత సుకుమార్ డైరెక్షన్‌లో ఓ మూవీని చేయనున్నాడు మహేష్. బోయపాటి బాలయ్యతో ఓ సినిమాను కమిట్ అయి ఉన్నాడు. ఇద్దరూ బిజీగా ఉన్న కారణంగా ఈ కాంబినేషన్‌లో సినిమా వచ్చే అవకాశం లేదని ఒక వర్గం అంటూ ఉండగా, బోయపాటి, మహేష్ కాంబినేషన్‌లో సినిమా ఉందంటూ వార్తలు వస్తున్నాయి.



ఫిబ్రవరి 17న టి.ఎస్.ఆర్-టి.వి.9 అవార్డ్స్

2010లో ప్రారంభమైన టి.ఎస్.ఆర్-టి.వి9 నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌ను ప్రతి రెండేళ్ళకోసారి ప్రదానం చేస్తున్న విషయం తెలిసిందే. ఈసారి ఈ ఫంక్షన్‌కి విశాఖపట్నం మరోసారి వేదిక కానుంది. టి.సుబ్బరామిరెడ్డి ఈ అవార్డులను జాతీయ స్థాయిలో అందిస్తున్నారు. ఫిబ్రవరి 17వ తేదీ విశాఖపట్నం, పోర్ట్ గ్రౌండ్‌లో వేలాదిమంది సమక్షంలో ఘనంగా 2017, 2018 ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని జరుపుబోతున్నట్టు శనివారం టి. సుబ్బరామిరెడ్డి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జ్యూరీ ఛైర్మన్ సుబ్బరామిరెడ్డితో పాటు సభ్యులు డా. శోభనా కామినేని, పింకీరెడ్డి, నగ్మా, మీనా, పరుచూరి గోపాలకృష్ణ, నరేశ్, కె.ఎస్.రామారావు పాల్గొన్నారు. వీరితో పాటుగా జీవిత, కె. రఘురామ కృష్ణంరాజు సైతం జ్యూరీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. టి.సుబ్బరామిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ ''2010లో మొదలు పెట్టిన ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం ఆనందంగా ఉంది. శ్రీదేవి మెమోరియల్ అవార్డును విద్యాబాలన్‌కు అందిస్తున్నాం. ఈ కార్యక్రమానికి రజనీకాంత్, సూర్య, విక్రమ్‌తో పాటు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ తదితర తారలు హాజరవుతారు'' అన్నారు. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ ''నెల్లూరులో పుట్టిన సుబ్బరామిరెడ్డికి హైదరాబాద్, విశాఖపట్నంతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆయన ఆరాధించే శివుడి ఆజ్ఞతోనే ఈ కళాసేవ అపూర్వంగా సాగుతోంది'' అన్నారు. తమ జ్యూరీ గౌరవప్రదంగా, అందరికీ ఆమోదయోగ్యమైన నటీనటులను అవార్డులకు ఎంపిక చేస్తుందని నరేశ్ తెలిపారు. కె.ఎస్.రామారావు మాట్లాడుతూ ''తెలుగు చిత్రసీమకు చెందిన అనేక మందికి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి టి. సుబ్బరామిరెడ్డి కారకులు'' అన్నారు.

అనుష్క సినిమాలో హాలీవుడ్ హీరో



• మైఖేల్ మాడ్సన్

హీరోయిన్‌గా చాలా గ్యాప తీసుకున్న అనుష్క తన తదుపరి సినిమా కోసం సిద్ధమవుతోంది. ఈ సినిమాలో మాధవన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు కోన వెంకట్ పనిచేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ మైఖేల్ మాడ్సన్ విలన్‌గా నటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఈ సినిమాలో అనుష్క లుక్ అద్భుతంగా ఉంటుందని, ఆమె కెరీర్‌లోనే ఇది బెస్ట్ లుక్ అవుతుందని కోన వెంకట్ ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సినిమాకు హేమంత్ మధుకర్ దర్శకత్వం వహించనున్నారు. థ్రిల్లర్‌గా రూపొందనున్న ఈ సినిమాకి 'సైలెన్స్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో అనుష్క దివ్యాంగురాలి పాత్రలో కనిపిస్తుంది. గోపీ మోహన్, కోన వెంకట్ కథను అందిస్తున్నారు. మార్చిలో ప్రారంభం కానున్న ఈ సినిమాని 40 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం అమెరికాలో జరుగుతుందని తెలుస్తోంది.



ప్రయత్నిస్తూ ఓడిపోయినవాడు లేడు



• నాని

హీరో నాని నటిస్తున్న కొత్త సినిమా 'జెర్సీ'. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. పీడీవీ ప్రసాద్ సినిమాను సమర్పిస్తున్నారు. అనిరుధ్ బాణీలు అందిస్తున్నారు. ఇందులో అర్జున్ అనే పాత్రలో క్రికెటర్‌గా సందడి చేయబోతున్నారు నాని. సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'నీ వయసు ఇప్పుడు 36 అర్జున్. అది ప్రొఫెషనల్ స్పోర్ట్స్ నుంచి రిటైర్ అయ్యే వయసు..' అనే డైలాగ్‌తో టీజర్ ప్రారంభమైంది. 'ఎంత ప్రయత్నించినా ఇప్పుడు నువ్వు ఏమీ చేయలేవు..' అని ఓ మహిళ నానితో కోపంగా అంటోంది. 'ఆపేసి ఓడిపోయిన వాడు ఉన్నాడు కానీ.. ప్రయత్నిస్తూ ఓడిపోయిన వాడు లేడు' అంటూ నాని చివర్లో చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. అనిరుధ్ చక్కటి సంగీతం అందించినట్లు టీజర్‌ను చూస్తే తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.



• యజ్ఞాశెట్టి



• శ్రీతేజ్

లక్ష్మీస్ ఎన్టీఆర్‌లో...

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు సంబంధించి మూడు బయోపిక్‌లు రూపొందుతున్నాయి. అందులో రాంగోపాల్ వర్మ 'లక్ష్మీస్ ఎన్టీఆర్' అనే బయోపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో 'కిల్లింగ్ వీరప్పన్' చిత్రంలో ముత్తులక్ష్మి పాత్రల నటించిన యజ్ఞాశెటి లక్ష్మి పార్వతిగా నటించబోతున్నారు. అలాగే నారా చంద్రబాబు నాయుడుగా 'వంగవీటి' చిత్రంలో నటించిన శ్రీతేజ్ చంద్రబాబు నాయుడుగా నటిస్తున్నారు. వీరివురూ ఫస్ట్‌లుక్‌ను వర్మ తన ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. ఎన్టీఆర్ జీవితంలో లక్ష్మీపార్వతి ఎంట్రీ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను ఈ సినిమాలో చూపిస్తానని వర్మ ప్రకటించడంతో ఈ సినిమాపై విమర్శలు వస్తున్నాయి. వీటితో పాటు సినిమాపై భారీ అంచనాలు కూడా నెలకొన్నాయి.



• విమలా రామన్

హారర్ చిత్రంలో...

'నమో వేంకటేశాయ' చిత్రంలో పద్మావతీ దేవిగా నటించిన విమలారామన్. ఇప్పుడు ఓ బై లింగువల్ చిత్రంలో కీలక పాత్రలో నటించింది. ఆమె భాగాన్ని దర్శకుడు దొరైరాజ్ చిత్రీకరించేశాడట. నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర కాబట్టి దర్శక నిర్మాతలు విమలా రామన్ అయితే పాత్రకు న్యాయం చేస్తుందని భావించి ఆమెను పాత్రకు ఎంచుకున్నారట. సుందర్.సి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా హారర్ జోనర్‌లో తెరకెక్కనుంది. సినిమాలో ఎలాంటి ఆత్మలు కానీ.. కామెడీ ట్రాక్ ఉండదట. అయినా కూడా ప్రేక్షకులను భయపెట్టేలా స్క్రీన్‌ప్లే ఉంటుందని.. తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. మరి ఈ చిత్రం విమలా రామన్‌కు ఎలాంటి బ్రేక్‌నిస్తుందో చూడాలి.

కౌశల్ 'సేనాని'



రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 2లో విన్నర్‌గా నిలిచిన కౌశల్ మండ త్వరలోనే హీరోగా తెరంగేట్రం చేయబోతున్నాడని విశ్వసనీయ వర్గాల సమాచారం. కౌశల్ ఆర్మీ పేరుతో బిగ్‌బాస్ సీజన్ 2లో సెన్సేషన్ క్రియేట్ చేసి విజేత నిలిచిన కౌశల్‌ను, బిగ్ బాస్ తర్వాత సినిమాల్లో నటింప చేయడానికి ప్రయత్నాలు జరిగాయనేది వాస్తవం. అయితే కౌశల్ సినిమాలేవీ కమిట్ కాలేదు. అందుకు కారణం.. వచ్చిన క్రేజ్‌తో హీరోగా ఎదగాలనుకున్నాడు కౌశల్. తాజా సమాచారం ప్రకారం మెగా హీరోలకు సన్నిహితుడైన నిర్మాత ఒకరు కౌశల్‌తో సినిమా చేయబతున్నారని.. కొత్త దర్శకుడితో చేయబోయే ఈ సినిమాకు 'సేనాని' అనే టైటిల్ పరిశీలనలో ఉందని కూడా వార్తలు వినపడుతున్నాయి.

రావే నా చెలియ

నెమలి అనిల్, సుబాంగి పంథ్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతోన్న చిత్రం 'రావే నా చెలియ'. సూర్య చంద్ర ప్రొడక్షన్‌లో నెమలి అనీల్, నెమలి శ్రవణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఎన్. మహేశ్వర రెడ్డి దర్శకుడు. ఈ చిత్ర లోగోను రాజ్ కందుకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ''టైటిల్ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది. కథలో కంటెంట్ ఉంటే తప్పకుండా విజయం సాధిస్తుంది. ఎంటైర్ టీమ్‌కు అభినందనలు '' అన్నారు. హీరో నెమలి అనిల్ మాట్లాడుతూ '' హీరోగా మొదటి సినిమా. మా నాన్న, బాబాయి ఇద్దరూ ఈ చిత్రానికి నిర్మాతలుగా వ్యవహరించి ఎంతో నమ్మకంతో సపోర్ట్ చేశారు. మా ప్రయత్నాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నా అన్నారు. నెమలి సురేశ్ మాట్లాడుతూ ''సబ్జెక్ట్ బాగుంటే ఆడియన్స్ తప్పకుండా ఆదరిస్తారని తెలుసు.. అందుకే మంచి కథతో వస్తున్నాం.. నచ్చి తీరుతుందని భావిస్తున్నాం'' అన్నారు. దర్శకుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ''విరాజ్ వలనే ఈ సినిమా మొదలైంది. నిర్మాతలు,మరియు హీరో అనిల్ కూడా నన్ను చాలా నమ్మి సపోర్ట్ చేశారు. వాళ్ల నమ్మకాన్ని వమ్ము చెయనని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నా. సినిమా చాలా బాగా వచ్చింది. డిఫరెంట్ లవ్ స్టోరీతో వస్తున్నాం ఆదరించండి'' అన్నారు.



'ఉండిపోరాదే' తొలి షెడ్యూల్ పూర్తి

తరుణ్ తేజ్, లావణ్య హీరోహీరోయిన్స్‌గా నటిస్తోన్న చిత్రం 'ఉండిపోరాదే'. గోల్డ్ టైమిన్ పిక్చర్స్ బ్యానర్‌పై డాక్టర్ లింగేశ్వర్‌ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు బ్యానర్‌లో అసోసియేట్ దర్శకుడిగా పనిచేసిన నవీన్ నాయని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే రాజమండ్రి, ఆత్రేయపురం పరిసర ప్రాంతాల్లో మెదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తయ్యింది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం టైటిల్‌ని మెదటి లుక్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాత డా. లింగేశ్వర్ మాట్లాడుతూ '' మంచి కథ, నటీనటులు ఉంటే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఇదే బేస్ చేసుకుని చక్కటి కథని మా బ్యానర్‌లో తెరకెక్కిస్తున్నాం. సంక్రాంతి సందర్భంగా మా చిత్రం మెదటి లుక్ విడుదల చేశాం. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో మెదటి షెడ్యూల్ ని పూర్తి చేశాం. అలాగే మా తదుపరి షెడ్యూల్‌ని ఈ నెల 28 నుండి బెంగుళూరు, మైసూర్, కరీంనగర్, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏకధాటిగా చిత్రీకరిస్తాం'' అన్నారు.



• లావణ్య

పొదుపుపై అదుపు



తొందర పడితే చిక్కులే

- తరువాతి తరాలకు ఆర్థిక ఇబ్బందులు
- సేవింగ్స్ అన్నీ ఒకే చోట వద్దు
- తగిన సమయంలో పెట్టుబడి మేలు
- లాభ నష్టాల గణాంకాలు అవసరం

ప్రతి ఒక్కరికీ ఒక్కో దశలో ఒక్కో విధమైన ఆర్థిక లక్ష్యాలు ఉంటాయి. ఆ లక్ష్యాల సాధనకు రకరకాల పథకాలు అందుబాటులో ఉంటాయి. వీటిలో ఏవి ఎప్పుడు ఎంచుకోవాలి? వేటికి ఎప్పుడు దూరంగా ఉండాలనే విషయాన్ని ముందుగా తెలుసుకోవాలి. ఏదైనా పొరపాటు నిర్ణయం తీసుకుంటే సాధ్యమైనంత వేగంగా దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే సాధ్యమైనంత తక్కువ నష్టంతో బయటపడగలం.

తొందరపడొద్దు!

పొదుపు చేయడం అనేది తొందరపాటు చర్య అని ఎవరూ అనరు. కానీ, చేయడానికి తొందరపడటం మంచిది కాదన్నది నిపుణుల మాట. వ త్తి, ఉపాధి మార్గాల ద్వారా వచ్చే సంపాదన ఆధారంగానే పొదుపు చేయాలి. మరొకరు



చేసే పొదుపు అంశాలతో మన పొదుపు పథకాలను ముడిపెట్టుకోకూడదు. ఎలా అంటే.. ఉదాహరణకు మన స్నేహితుడు, సహోద్యోగి ఏదైనా పథకంలో పెట్టుబడులు పెట్టాడని తెలియగానే దాని గురించి ఆరా తీయడం మొదలుపెడతాం. అలా కొత్తగా, కొత్త పథకాల్లో పెట్టుబడులు పెట్టిన స్నేహితులు, మనకు తెలిసివాళ్ళూ ఆ పథకం తాము ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో ఒకటికి రెండుసార్లు మనకు చెబుతుంటారు. దీంతో అందులో ఏదో మంచిలాభం ఉందన్న భావన కలుగుతుంది. అంతే ఏమాత్రం ఆలోచించకుండా, సొంతంగా ఆలోచించకుండా వాటిల్లో పెట్టుబడి పెట్టాలని నిర్ణయం తీసేసుకుంటాం. కానీ, రోజులు గడిచాకగానీ మనం చేసిన పొరపాటేమిటో మనకు తెలియదు. ఏదైనా పథకంలో పెట్టుబడి పెట్టేముందు చాలామంది ఆలోచించేది తిరిగి ఎంత లాభం వస్తుందీ అని. పెట్టే పెట్టుబడిపై 10, 12, 15 శాతం అనగానే ఎవరైనా ఆసక్తి చూపిస్తుంటారు. కానీ, ఆ పథకం అందించే రాబడి ఒక్కటే ప్రామాణికం కాదు. పన్ను ప్రయోజనాలు, అవసరమైనప్పుడు వెంటనే నగదుగా మార్చుకునే వీలు, నష్ట భయం ఉందా? లేదా? బీమా రక్షణ వంటి విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. వాటి గురించి తెలుసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యమైంది.. ప్రయివేటు సంస్థల్లో పెట్టుబడులు పెట్టేముందు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించుకోవాలి. మనం చెల్లించే సొమ్ములకు ఎంతటి రక్షణ ఉంటుంది? ఆయా కంపెనీల జవాబుదారీతనం ఎంత అనే అంశాలను పరిశీలించాలి.

సేవింగ్స్ అన్నీ ఒకే చోట ముప్పే

మొత్తం సొమ్మును ఒకేచోట మదుపు చేయకూడదు. పెట్టుబడుల విషయంలో ఇది చాలా ప్రాథమికమైన విషయం. కానీ, పెట్టుబడి పెట్టేముందు మాత్రం ఈ విషయాన్ని మర్చిపోయి, చాలామంది ఒకే పథకంలో మదుపు చేస్తుంటాం. ఇలా చేస్తే నష్టమే. ఎప్పుడైనా సరే, పథకాల్లో పెట్టుబడి పెట్టేముందు, కొంత అధిక రాబడి వచ్చేలా, కొంత సురక్షితంగా ఉండేలా పెట్టుబడులను విభజించుకోవాలి. అప్పుడే దీర్ఘకాలంలో ప్రయోజనం. ఉదాహరణకు మీరు పదవీ విరమణ ప్రణాళికల కోసం పెట్టుబడి పెట్టాలనుకున్నారు. దీనికోసం రికరింగ్ డిపాజిట్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకోవడం వల్ల పెద్దగా లాభం ఉండదు. అదే సమయంలో కేవలం ఆరేడు నెలల సమయం ఉన్నప్పుడు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయడమూ మంచిది కాదు. కూర రుచిగా ఉండాలంటే.. దానిలో ఎన్నో రకాల మసాలాలు కలపాలి. అలాగే పెట్టుబడి ద్వారా మంచి ఫలితాలను పొందాలంటే వివిధ రకాల పథకాల్లో నిర్ణీత శాతం చొప్పున మదుపు చేయాలి. ఏ పథకంలో అనేది మన ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఎంత కాలం కొనసాగిస్తాము? వ్యక్తిగత అవసరాలు, లక్ష్యాలే ప్రాతిపదికన ప్రణాళిక వేసుకోవాలి.

సరైన సమయంలో సరైన పొదుపు

మార్కెట్‌లో పెట్టుబడులకు అనువైన సమయం ఏది? అనే విషయంలో పేరు పొందిన మార్కెట్ విశ్లేషకులూ సమాధానం చెప్పలేరు. మీకు మార్కెట్‌లో మదుపు చేసే ఉద్దేశం ఉంటే.. ఆ పథకం గురించి మంచి, చెడులను విశ్లేషించుకొని, పెట్టుబడులను ప్రారంభించాలి. కొన్ని సందర్భాల్లో మంచి కంపెనీల షేర్లూ తక్కువ ధరకు దొరుకుతాయి. మార్కెట్లు పడిపోయినప్పుడు పేరున్న ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లూ లాభాలు ఇవ్వవు. వ్యక్తిగత పెట్టుబడి విధానంలోనూ ఈ పద్ధతే పాటించాలి.

లాభ నష్టాల గణాంకాలు అవసరం

ఒక గొప్ప ఆవిష్కరణ అనేది కేవలం ఒక్క రాత్రిలోనే సాధ్యం కాదు. అలాగే.. కొన్ని పెట్టుబడులు ఎంత దీర్ఘకాలం కొనసాగిస్తే అంత మంచి రాబడిని అందిస్తాయి. అయితే, చాలామంది పెట్టుబడుల విషయంలో చేసే పొరపాటేమిటంటే.. ఏమాత్రం ఓపిక పట్టకపోవడం. రికరింగ్, ఫిక్స్‌డ్ వంటి సంప్రదాయ పథకాల్ని అర్థాంతరంగా ఆపేయడమే కాకుండా, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు లేదా ఇతర పెట్టుబడి పథకంలోనైనా కొనుగోలు చేసిన ధర కంటే కొద్దిగా తగ్గిందా.. వెంటనే అమ్మేద్దామని సిద్ధమవుతారు. ఈక్విటీల్లో పెట్టుబడులకు స్వల్పకాలంలో కాస్త ఆటుపోట్లు ఉంటాయి. ఈ సమయంలో తొందరపడి, అంతకుమించి కంగారుపడి భావోద్వేగానికిలోనై.. వివిధ రూపాల్లో ఉన్న పెట్టుబడుల్ని అమ్మేస్తే నష్టం రావొచ్చు. అసలెంత కాలం పెట్టుబడి కొనసాగించారు? అనే దానిపైనే మదుపరుల్ని అంచనా వేయొచ్చంటారు ఆర్థిక నిపుణులు. పాలసీయో, పథకమో తీసుకున్నప్పుడు.. ముందుగా నిర్ణయించు కున్న విధంగా.. పాలసీ కాలంలో ఎక్కడా ఆగకుండా కొన సాగిం చాలి. అప్పుడే మనం పెట్టే పెట్టుబడికి ప్రయోజనం ఉంటుంది. రికరింగ్ డిపాజిట్స్, బీమా పాలసీలు, ఫండ్స్.. కంపెనీ షేర్లు ఇలా ఏదైనా సరే కనీసం ఐదారేళ్లు కొనసాగితేనే ఉత్తమం.

షేర్ మార్కెట్లో పొదుపు?

నష్ట భయం భరించే శక్తి అందరికీ ఉండదు. అయితే, కొత్తగా సంపాదన మొదలైనవారు కొంచెం రిస్క్ తీసుకోవడానికి అవకాశం ఉంది. బాధ్యతల బరువులు లేనప్పుడు కొంత నష్టం వచ్చినా తట్టుకునే శక్తి ఉంటుంది. ఇలాంటివారు రికరింగ్, ఫిక్స్‌డ్, బీమా పాలసీలు వంటి సంప్రదాయ పథకాల్లో కాకుండా ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టుకోవడం మంచిదే. ఈక్విటీ ఆధారిత బాండ్లను, పథకాలను దాదాపు అన్ని జాతీయ బ్యాంకులూ నిర్వహిస్తున్నాయి. ఈక్విటీ పథకాలనేవి ప్రధానంగా మదుపరుల నుంచి తీసుకునే డబ్బుల్ని వివిధ రూపాల్లో మరోచోట పెట్టుబడులు పెట్టి.. స్వల్పకాలంలో అధిక ప్రయోజనాలు చేకూర్చడం వీటి లక్ష్యం.

దీర్ఘకాలంలో ఈక్విటీలు 12-15 శాతం వరకూ రాబడినిచ్చే అవకాశం ఉంది. సంప్రదాయ పథకాల్లో పన్ను చెల్లించాక ఇంత రాబడి రాదు. వివాహం, పిల్లలు, వారి చదువులు, సొంతిల్లు, పిల్లల వివాహాలు, పదవీ విరమణ ప్రణాళికలు ఇలా అన్నీ దీర్ఘకాలిక లక్ష్యాలే ఉంటాయి కాబట్టి, కనీసం పదేళ్లకు తక్కువ కాకుండా వ్యవధితో ఈక్విటీలు, ఈక్విటీ ఆధారిత పథకాల్లో మదుపు చేయడం యువతకు ఎంతో ఉత్తమం. అయితే, ఎప్పటికప్పుడు పెట్టుబడి పథకాలను సమీక్షించుకోవడం, అవసరాన్నిబట్టి మార్పులు, చేర్పులు చేసుకోవడం మంచిది. ఈక్విటీ పొదుపు పథకాల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నాకే ముందడుగు వేయాలి.

పన్నుపోటును తప్పించుకోవచ్చా?

పన్ను ఆదా చేసుకోవడానికి చాలామంది బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో ఎక్కువగా మదుపు చేస్తుంటారు. ఫలానా పాలసీ అచ్చంగా మీ కోసమే వచ్చింది అన్నట్లు మభ్యపెట్టి, పాలసీలు తీసుకోమని చెబుతుంటారు. వారు చెప్పిన విషయాన్ని కాదనలేం. జీవితబీమా పాలసీల విషయంలో చాలావరకూ జరిగేది ఇదే. బీమా సలహాదారు ఒకే పాలసీ గురించి మిమ్మల్ని పదే పదే ఒత్తిడి చేస్తే మాత్రం అనుమానించాల్సిందే. పాలసీ గురించి పూర్తిగా తెలుసుకోకుండా, అర్థం చేసుకోకుండా తీసుకుంటే మాత్రం భవిష్యత్తులో ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే బీమా కంపెనీల టోల్‌ఫ్రీ ద్వారా లేదా ఇంటర్‌నెట్ వెబ్‌సైట్ల ద్వారా సంబంధిత విషయాలను తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తే ముందుగానే.. ఆ పథకాల పట్ల అవగాహనకు రాగలం.





బ్రహ్మాదత్‌కకు ఎస్‌బ్యాంకు పగ్గాలు



న్యూఢిల్లీ: దేశంలో నాల్గవ అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ 'ఎస్ బ్యాంక్'కు కొత్త ఛైర్మన్ వచ్చారు. బ్రహ్మ దత్‌ను నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించుకున్నట్లు ఎస్ బ్యాంక్ తెలిపింది. అయితే ఈయన కొంత కాలం మాత్రమే బాధ్యతలు నిర్వహించనున్నారు. అంటే బ్రహ్మ దత్.. ఎస్ బ్యాంక్ తాత్కాలిక ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈయన నియామకానికి రిజర్వు బ్యాంక్ ఆమోదం తెలిపింది. బ్రహ్మ దత్ 2020 జూలై 4 వరకు బాధ్యతల్లో కొనసాగుతారని ఎస్ బ్యాంక్ రెగ్యులేటరీకి తెలిపింది. నవంబర్‌లో అశోక్ చావ్లా రాజీనామా చేసిన దగ్గరి నుంచి బ్యాంక్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. బ్రహ్మదత్ 2013 జూలై నుంచి బ్యాంక్ బోర్డులో స్వతంత్ర డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. గత ఐదున్నరేళ్లలో ఈయన బ్యాంక్‌లో వివిధ కమిటీల బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి అయిన బ్రహ్మ దత్.. కర్నాటక ప్రభుత్వం సహా కేంద్ర ప్రభుత్వంలోనూ వివిధ సంస్థల్లో బాధ్యతలు నిర్వహించారు. ఐఏఎస్ సర్వీసుల నుంచి రిటైర్మెంట్ అవ్వడానికి ముందు క్యాబినెట్ సెక్రటేరియట్ కార్య దర్శిగా, రోడ్డు రవాణా అండ్ రహదారులు శాఖ కార్య దర్శిగా పనిచేశారు. ఎస్ బ్యాంక్ బోర్డులో ముకేశ్ సబ ర్వాల్, సుబాశ్ కలియా, అజయ్ కుమార్, ప్రతిమా షోరే, ఉత్తమ్ ప్రకాశ్ అగర్వాల్, టీఎస్ విజయన్, రాణ కపూర్ (ఎండీ, సీఈవో) సభ్యులుగా ఉన్నారు.



మరోవైపు ఎస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ రజత్ మోంగ, ఒక విదేశీ బ్యాంక్ సీఈవో ఎస్ బ్యాంక్ ఎండీ, సీఈవో పదవి రేసులో ఉన్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాణా కపూర్ స్థానంలో కొత్త వారి నియామానికి ఇప్పటికే సభ్యుల ఎంపిక పూర్తయ్యిందని బ్యాంక్ తెలిపింది. ఆర్‌బీఐ నిబంధనల మేరకు రాణా కపూర్ జనవరి చివరి కల్లా పదవి నుంచి తప్పుకోవాల్సి ఉంది.




ఇక ఫ్యూచర్ గ్రూప్ ఫుడ్ డెలివరీ

పంజాబ్: ఆహారోత్పత్తుల వ్యాపారంలోకి ఫ్యూచర్ గ్రూప్ అడుగుపోడుతోంది. భోజనప్రియులకు సరసమైన ధరలకే నోరూరించే వంటకాలను అందించేందుకు సిద్ధమవుతున్నట్లు ఫ్యూచర్ గ్రూప్ వెల్లడించింది. సొంత వంటశాలలను ఏర్పాటు చేసి.. ఇక్కడ నుంచి రూ.40కే భోజనం, రూ.10కే రెండు సమోసాలను అందించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ సీఈఓ కిషోర్ బీయానీ తెలియజేశారు. ఫ్యూచర్‌పే యాప్ ద్వారా కస్టమర్లకు ఆహారాన్ని అందిస్తామని వెల్లడించిన ఆయన.. టెల్ ఏర్పాటు లేదని, కేవలం డోర్ డెలివరీలు మాత్రమే ఉంటాయని స్పష్టంచేశారు. 'తథాస్తు' పేరిట యాప్‌లో ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటుచేయడం ద్వారా ఈ సేవలను ప్రారంభించనున్నామని తెలిపారు. తమ బ్రాండ్ బియ్యం, గోదుమ పిండి వినియోగం పెంచడంలో ఈ క్లౌడ్ కిచెన్ కాన్సెప్ట్ సహకరించనుందన్నారు. 'ఇప్పటివరకు ఫ్యాషన్‌పైన ద ష్టి సారించాం.



ఇక నుంచి ఆహార వ్యాపారంపై ఫోకస్ పెంచుతున్నాం. దీర్ఘకాలంలో ఈ విభాగం ద్వారా 50-60 శాతం అమ్మకాలను అంచనావేస్తున్నాం. వంటకు అవసరమైన అన్ని పదార్థాలను గ్రూప్‌నకు చెందిన ఫ్యాక్టరీల నుంచే సమకూర్చుకుంటాం. ఒకవేళ ఇతరులు ఎవరైన మార్జిన్లు అధికంగా ఇస్తే అక్కడ నుంచి తీసుకుంటాం.' అని వెల్లడించారు.

ఉత్పత్తి రంగంలో క్షీణత



న్యూఢిల్లీ: భారత్ పారిశ్రామిక ఉత్పత్తిరంగం నవంబరునెలలో 17నెలల కనిష్ఠస్థాయిని నమోదుచేసింది. 0.5శాతం రాణించిందని కేంద్రం వెల్లడించింది. పారిశ్రామిక ఉత్పత్తిసూచీలో మొత్తం 77.63శాతం ఉత్పత్తిరంగం వాటాతో ఉంది. ఏడాది క్రితం నవంబరునెలలో 10.4శాతం ఉన్న వృద్ధి ఈ ఏడాది నవంబరుకు వచ్చేసరికి 0.5శాతం క్షీణించింది. పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఆధారంగానే ఫ్యారీ ఉత్పత్తిని నిర్ణయిస్తారు. 2017 నంబరునెలలో 98.5శాతంగా ఉంది. కేంద్ర అర్థగణాంకశాఖ శుక్రవారం విడుదలచేసిన గణాంకాలను పరిశీలిస్తే గత ఏడాదితోపోలిస్తే భారీగా తగ్గింది. 2017 జూన్‌నెలలో 0.3శాతం పారిశ్రామిక ఉత్పత్తిసూచీ తగ్గింది. 2018 అక్టోబరునెలలో 8.1 శాతంనుంచి 8.4శాతానికి పెరిగింది. ఏప్రిల్‌నవంబరు మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 5శాతం వ ద్ధిని నమోదుచేసింది. అంతకుముందు ఆర్థికసంవత్సరంలో 3.2శాతం ఇదేమొత్తం నమోదుచేసింది. పారిశ్రామిక ఉత్పత్తిసూచీలో చూస్తే మొత్తం ఉత్పత్తిరంగ వాటా 0.4శాతం నవంబరులో క్షీణించిందని, అంతకుముందు ఏడాది 10.8శాతం ఉన్న వ ద్ధినుంచి కరిగిపోయిందని కేంద్రం వెల్లడించింది. గనులశాఖ పరంగా 1.4శాతంనుంచి 2.7శాతానికి పెరిగింది. విద్యుత్‌రంగ వ ద్ధికూడా 3.9శాతంనుంచి 5.1శాతానికిపెరిగింది. కేపిటల్‌గూడ్స్ ఉత్పత్తి 3.4శాతం క్షీణించింది. అంతకుముందు ఏడాది 3.7శాతంగా ఉంది. వినియోగరంగ ఉత్పత్తుల సూచీచూస్తే గత ఏడాది 3.1శాతం వ ద్ధినుంచి 0.9శాతం క్షీణించింది. వినియోగరంగేతర ఉత్పత్తులసూచీ 0.6శాతం దిగజారింది. అంతకుముందు ఏడాది 23.7శాతం వ ద్ధిని నమోదుచేసింది. ఇక పరిశ్రమలపరంగా మొత్తం 23 పరిశ్రమల్లో పది పరిశ్రమల గ్రూప్‌లు ఉత్పత్తిరంగంలో ఉన్న యూనిట్లు సానుకూల వ ద్ధిని నమోదుచేసాయి. ప్రాథమిక ఉత్పత్తులపరంగా 3.2శాతం, తగ్గింది. మౌలికవనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులపరంగా చూస్తేఐదుశాతం తగ్గిందని అర్థగణాంకశాఖ వెల్లడించింది.



పసిడి తగ్గుముఖం

న్యూఢిల్లీ: కొన్నిరోజులుగా పెరుగుతున్న పసిడి ధర ఈరోజు రూ.155 తగ్గడంతో పసిడి ధర రూ.33వేల మార్క్ దిగువకు వచ్చింది. దీంతో పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.32,875కి చేరింది. స్థానిక ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ మందగించడంతో బంగారం ధర తగ్గుముఖం పట్టినట్లు బులియన్ ట్రేడింగ్ వర్గాలు వెల్లడించాయి. పసిడి బాటలోనే వెండి కూడా పయనించింది. రూ.600 తగ్గడంతో వెండి ధర కూడా రూ.40వేల మార్క్ దిగువకు వచ్చి చేరింది. దీంతో కిలో వెండి రూ.39,850గా ఉంది.



ఎన్‌ఎస్ఈకి చావ్లా గుడ్‌బై

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్‌ఎస్ఈ) ఛైర్మన్ అశోక్ చావ్లా శుక్రవారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా తక్షణం అమల్లోకి వస్తుందని ఎన్‌ఎస్ఈ తెలిపింది. ఇటీవల చోటు చేసుకున్న కొన్ని న్యాయ పరమైన పరిణామాల కారణంగా చావ్లా రాజీనామా చేశారని పేర్కొంది. మరే ఇతర వివరాలను ఎన్‌ఎస్ఈ వెల్లడించలేదు. ఎయిర్‌సెల్-మాక్సిస్ కేసులో అశోక్ చావ్లా, మరో నలుగురు కేంద్ర ప్రభుత్వ అధికారులపై చార్జీషీటు దాఖలు చేయడానికి ప్రభుత్వం నుంచి ఆమోదం పొందామని సీబీఐ న్యాయ వాదుల బృందం ఢిల్లీలోని స్పెషల్ కోర్టుకు విన్నవించింది. ఈ నేపథ్యంలో అశోక్ చావ్లా రాజీనామా చేశారు.

మేము సరిగా ఆడలేదు

- టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ

సిడ్నీ: ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచి చరిత్ర సృష్టించిన వారంలోపే టీమిండియా ఆటగాళ్లలో నిరుత్సాహం నెలకొంది. శనివారమిక్కడ జరిగిన తొలి వన్డేలో టీమిండియా 34 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తాము సరిగా ఆడలేకపోయాడమని టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అంగీకరించాడు. టాస్ గెలిచి



బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా 288 పరుగులు చేసింది. తర్వాత 289 పరుగుల గెలుపు లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 4 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి ఆరంభంలోనే కష్టాల్లో పడింది. రోహిత్ శర్మ సెంచరీ, మహేంద్ర సింగ్ ధోనీ అర్ధ సెంచరీ టీమిండియాను గెలిపించలేకపోయాయి. 'మేము ఆడిన తీరు సంతృప్తికరంగా లేదు. 300కుపైగా పరుగులు చేయగల పిచ్‌పై మా బౌలర్లు బాగా బౌలింగ్ చేశారు. చివర్లో వాళ్లు భారీ షాట్లకు దిగుతారని ఊహించాం. 288 పరుగుల లక్ష్యం సాధించదగినదే. రోహిత్ అద్భుతంగా ఆడాడు. ధోనీ అతనికి అండగా నిలిచాడు. ధోనీ, రోహిత్ దూకుడు పెంచారు. కానీ దాన్ని కొనసాగించలేకపోయాం. మరో భాగస్వామ్యం నెలకొల్పివుంటే గెలిచేవాళ్లం. ధోనీ అవుట్ కావడంతో రోహిత్‌పై ఒత్తిడి పెరిగింది. ఈ మ్యాచ్‌లో మాకంటే ఆస్ట్రేలియన్లు బాగా ఆడారనుకుంటున్నాను. ఆరంభంలోనే మేము వికెట్లు కోల్పోయాం. దీంతో వెనకబడిపోయాం. ఫలితం గురించి మేము ఆలోచించడం లేదు. ఎందుకంటే మేము వరల్డ్ కప్ కాంబినేషన్ పనిలో ఉన్నాం. మరో మ్యాచ్‌లో బాగా ఆడతాం. తప్పులను సరిచేసుకుంటాం' అని కోహ్లీ అన్నాడు.



10 వేల క్లబ్‌లో ధోనీ

సిడ్నీ: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ వన్డేల్లో 10 వల పరుగులు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారత ఐదో బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో శనివారం జరిగిన తొలి వన్డేలో తొలి రన్ చేయడంతోనే ధోనీ 10 వేల పరుగులు పూర్తి చేశాడు.

స్పాన్సర్‌ను కోల్పోయిన పాండ్య

న్యూఢిల్లీ: మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి నిషేధానికి గురైన యువ క్రికెటర్లు హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్‌తో సంబంధాలు కొనసాగించడంపై బ్రాండ్స్, కంపెనీలు పునరాలోచిస్తున్నాయి. పురుషుల షేవింగ్ రేజర్ జిల్లెట్ మచ్3 స్టార్ట్ కంపెనీ పాండ్యతో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. 'హార్దిక్ పాండ్య ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలు జిలెట్ విలువలపై ప్రభావం చూపవు. హార్దిక్‌తో మా సంబంధాన్ని రద్దు చేసుకుంటున్నాం' అని ఆ కంపెనీ ప్రతినిధి చెప్పారు. ఇక రాహుల్ జర్మనీ స్పోర్ట్స్‌వేర్ మేకర్ పుమ, బెంగళూరుకు చెందిన ఫిట్‌నెస్ స్టార్టప్ క్యూర్‌ఫిట్‌కు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. పాండ్య మొత్తం ఏడు బ్రాండ్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాడు. 'ఆమిర్ ఖాన్ అనుచిత వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో వ్యాపార ప్రకటన ఒప్పందాలు రద్దయ్యాయి. అలాగే టైగర్ వుడ్స్ వివాదం కూడా మనం చూశాం. పాండ్య, రాహుల్ బ్రాండ్ వ్యాల్యూ ఎక్కువ కాలం ఉండకపోవచ్చు' అని డఫ్ అండ్ ఫెల్ప్స్ ఎండీ అవిరన్ జైన్ అన్నారు.

నిరుత్సాహం

- తొలి వన్డేలో టీమిండియా ఓటమి
- రోహిత్ సెంచరీ వృథా



34 పరుగులతో ఆస్ట్రేలియా విజయం

మూడో మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం

సిడ్నీ: టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్ ప్రాక్టీస్ నిరుత్సాహంగా ప్రారంభమైంది. రోహిత్ శర్మ ఒంటిరి పోరు టీమిండియా ను గెలిపించలేకపోయింది. టాప్, మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ పూర్తిగా విఫలం కావడంతో ఆస్ట్రేలియాతో శనివారమిక్కడ జరిగిన తొలి వన్డేలో టీమిండియా 34 పరుగులతో ఓటమిపాలైంది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా 1-0 ఆధిక్యంతో నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 288 పరుగులు చేసింది. తర్వాత టీమిండియా 9 వికెట్ల నష్టానికి 254 పరుగులు మాత్రమే చేయగలిగింది.

రోహిత్ శర్మ 129 బంతుల్లో 133 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగన రోహిత్ 45 ఓవర్ల వరకు పోరాడి 22వ సెంచరీ సాధించాడు. దీంతో టీమిండియా తక్కువ పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. టీమిండియాలోని నలుగురు టాపార్డర్ బ్యాట్స్‌మెన్ కనీసం రెండంకెల స్కోరు కూడా చేయకుండానే వెనుదిరిగారు. కేవలం 11 బంతుల్లో నలుగురు అవుటయ్యారు. అయితే రోహిత్ 110 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాకుండా 22 వన్డే సెంచరీల మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ రికార్డును రోహిత్ సమం చేశాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (49), విరాట్ కోహ్లీ (38) తర్వాతి స్థానంలో ఉన్నాడు. నాలుగు పరుగులకే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోకి కూరుకుపోయిన టీమిండియాను రోహిత్ శర్మ, మహేంద్ర సింగ్ ధోనీ ఆదుకున్నారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 137 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. అరంగేట్ర బౌలర్ జాసన్ బెహ్రెన్‌డార్ఫ్ బౌలింగ్‌లో ధోనీ అవుట్ కావడంతో ఈ భాగస్వామ్యానికి తెరపడింది. వన్డేల్లో పదివేల పరుగులు పూర్తి చేసిన భారత ఐదో బ్యాట్స్‌మన్‌గా ధోనీ ఘనత సాధించాడు. ఈ జాబితాలో టెండూల్కర్, గంగూలీ, రాహుల్ ద్రవిడ్, కోహ్లీ తొలి నాలుగు స్థానాల్లో ఉన్నారు.

ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టు 1-0 ఆధిక్యం సంపాదించడానికి మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ ముఖ్యంగా పీటర్ హాండ్స్‌కంబ్ దోహదపడ్డాడు. 73 పరుగులు చేసి జట్టుకు తనవంతు సహకారం అందించాడు. హాండ్స్‌కంబ్, మార్కస్ స్టోనిస్ ఐదో వికెట్‌కు 68 పరుగుల భాగస్వామాన్ని అందించంతో ఆస్ట్రేలియా చివరి 10 ఓవర్లలో 93 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా, షాన్ మార్ష్‌లు కూడా అర్ధ సెంచరీలతో జట్టుకు సహకరించారు. అయితే కెప్టెన్ ఆరోన్ ఫించ్ మాత్రం తక్కువ పరుగులకే వెనుదిరిగాడు. యువ పేసర్ రిచర్డ్సన్ టీమిండియా మిడిలార్డర్‌ను దెబ్బ తీశాడు. మూడు బంతుల్లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, అంబటి రాంబాబు వికెట్లను తీశాడు. తర్వాత దినేష్ కార్తీక్, రవీంద్ర జడేజాలను కూడా పెవిలియన్ పంపి కెరీర్ ఉత్తమ ఫిగర్స్ సాధించాడు. తొలుత బెహ్రెన్‌డార్ఫ్ తొలి ఓవర్లో శిఖర్ ధావన్ ఎల్‌బిడబ్ల్యూ అవుట్ చేశాడు. ఒక బంతి ఆడిన ధావన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. తర్వాత రిచర్డ్సన్ స్వింత మొదలైంది. కోహ్లీ షార్ట్ స్క్వేయర్ లెగ్‌లో ఉన్న ఫీల్డర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరో రెండు బంతుల తర్వాత రాయుడు వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో టీమిండియా టాపార్డర్ కుప్పకూలింది. ఇటువంటి సమయంలో సింగిల్స్ తీయడం కూడా కష్టమైపోయింది. తొలి పది ఓవర్లు ముగిసే సమయానికి టీమిండియా 21 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. అయితే 82 బంతుల్లో టీమిండియా 50 పరుగులు పూర్తి చేసింది. 26వ ఓవర్లో 100 పరుగులు దాటింది. అయినప్పటికీ ఆస్ట్రేలియా టెన్షన్ పడింది. ఓపికతో క్రీజు వద్ద ఉన్న రోహిత్ శర్మ 62 బంతుల్లో, ధోనీ 93 బంతుల్లో అర్ధ సెంచరీలు పూర్తి చేశారు. ధోనీకిది 68వ అర్ధ సెంచరీ.

ఆరంభంలోనే తగిలిన దెబ్బ వల్ల ధోనీ అవుటయ్యే సమయానికి టీమిండియా 32 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 141 పరుగులు చేసింది. ఆ తర్వాత వచ్చిన సహచరులతో కలిసి భాగస్వామ్యాలు నెలకొల్పేందుకు రోహిత్ చాలా ప్రయత్నం చేశాడు. కానీ బెహ్రెన్‌డార్ఫ్ వేసిన 40వ ఓవర్లో దినేష్ కార్తీక్ అవుటయ్యాడు. తర్వాత కావాల్సిన రన్ రేట్ విపరీతంగా పెరిగిపోయింది. ఇటువంటి సమయంలో రవీంద్ర జడేజా 46వ ఓవర్లో అనవసరమైన షాట్‌కు పోయి అవుటయ్యాడు. మరో పది బంతుల తర్వాత రోహిత్ కూడా వెనుదిరిగాడు. దీంతో టీమిండియా గెలుపు సన్నగిల్లాయి. టెయిలెండర్లపై విపరీతమైన భారం పడింది. కానీ సాధ్యపడలేదు.

అంతకుముందు టీమిండియా ఓపెనర్లు కుల్‌దీప్ యాదవ్, జడేజా మూడు వికెట్లు పంచుకున్నారు. భువనేశ్వర్‌కు 2 వికెట్లు దక్కాయి. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ఫించ్‌ను భువీ అవుట్ చేశాడు. అలెక్స్ కారే శుభారంభం చేశాడు. ఎక్కువ సేపు ఆడేలా కనిపించాడు. కానీ కుల్‌దీప్ యాదవ్ తన తొలి ఓవర్లోనే అలెక్స్‌ను పెవిలియన్ పంపాడు. అలెక్స్ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా తొలి పది ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 41 పరుగులు చేసింది. తర్వాత ఖవాజ, మార్ష్ మూడో వికెట్‌కు 111 బంతుల్లో 92 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. దీంతో మిడిల్ ఓవర్లలో టీమిండియా బౌలర్లను మార్చాల్సి వచ్చింది. బౌలర్ ఖలీల్ అహ్మద్ లైన్ అండ్ లెంగ్త్‌ను పాటించేందుకు నానా ఇబ్బందులు పడ్డాడు. ఖవాజా, మార్ష్ జోడీ 61 బంతుల్లో 50 పరుగులు చేయడంతో ఆస్ట్రేలియా 23వ ఓవర్లో 100 పరుగులు దాటింది. ఖవాజా 70 బంతుల్లో ఐదో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత అతను కాస్త దూకుడు పెంచాడు. అయితే 29వ ఓవర్లో ఖవాజాను జడేజా పెవిలియన్ పంపాడు. ఇది టీమిండియా కీలకమైన వికెట్. తర్వాత మార్ష్ బ్యాటింగ్ కొనసాగింది. అతను 65 బంతుల్లో 13వ అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. అతను నాలుగో వికెట్‌కు హాండ్స్‌కంబ్‌తో కలిసి 55 బంతుల్లో 53 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. చివరికి ఆస్ట్రేలియా 42వ ఓవర్లో 200 పరుగులు దాటింది. కానీ మార్ష్ వికెట్‌ను కోల్పోయింది. మార్కస్ స్టోనిస్ వచ్చిన తర్వాత స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. స్టోనిస్, హాండ్స్‌కంబ్ దూకుడుగా ఆడటంతో రన్‌రేట్ పెరిగింది. హాండ్స్‌కంబ్ 50 బంతుల్లో రెండో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో 48వ ఓవర్లో ఆస్ట్రేలియా 250 పరుగులు దాటింది.

రోహిత్ ఖాతాలో మరో రికార్డు

టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ శనివారం మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా రోహిత్ నిలిచాడు. దీంతో ఆస్ట్రేలియా మాజీ వికెట్‌కీపర్/బ్యాట్స్‌మన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ రికార్డును రోహిత్ బద్దలు కొట్టాడు. 46 వన్డేల్లో 1622 పరుగులు చేసిన గిల్‌క్రిస్ట్ ఇప్పుడు మూడో స్థానానికి పడిపోయాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ 71 వన్డేల్లో 3077 పరుగులు చేశాడు. ఇందులో 9 సెంచరీలు, 15 అర్ధ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ తన 29వ వన్డేలో గిల్‌క్రిస్ట్‌ను వెనక్కినెట్టాడు. రోహిత్ స్కోరులో డబుల్ సెంచరీ కూడా ఉంది. 2013 బెంగళూరులో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 16 సిక్సర్లు, 12 ఫోర్లతో 158 బంతుల్లో 209 పరుగులు చేశాడు.



స్కోరుబోర్డు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: అలెక్స్ కారే (సి) రోహిత్ (బి) కుల్‌దీప్ 24, ఆరోన్ ఫించ్ (బి) భువనేశ్వర్ 6, ఖవాజా ఎల్‌బిడబ్ల్యూ (బి) జడేజా 59, మార్ష్ (సి) షమీ (బి) కుల్‌దీప్ 54, హాండ్స్‌కంబ్ (సి) ధావన్ (బి) భువనేశ్వర్ 73, మార్కస్ స్టోనిస్ నాటౌట్ 47, గ్లెన్ మాక్స్‌వెల్ నాటౌట్ 11; ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 50 ఓవర్లలో 288/5; **వికెట్ల పతనం:** 1-8, 2-41, 3-133, 4-186, 5-254; **బౌలింగ్:** భువనేశ్వర్: 10-0-66-2, ఖలీల్ అహ్మద్: 8-0-55-0, మహ్మద్ షమీ: 10-0-46-0, కుల్‌దీప్ యాదవ్: 10-0-54-2, రవీంద్ర జడేజా: 10-0-48-1, అంబటి రాయడు: 2-0-13-0.

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి) మాక్స్‌వెల్ (బి) స్టోనిస్ 133, శిఖర్ ధావన్ ఎల్‌బిడబ్ల్యూ (బి) బెహ్రెన్‌డార్ఫ్ 0, విరాట్ కోహ్లీ (సి) స్టోనిస్ (బి) రిచర్డ్సన్ 3, అంబటి రాయడు ఎల్‌బిడబ్ల్యూ (బి) రిచర్డ్సన్ 0, ఎంఎస్ ధోనీ ఎల్‌బిడబ్ల్యూ (బి) బెహ్రెన్‌డార్ఫ్ 51, దినేష్ కార్తీక్ (బి) రిచర్డ్సన్ 12, రవీంద్ర జడేజా (సి) మార్ష్ (బి) రిచర్డ్సన్ 8, భువనేశ్వర్ కుమార్ నాటౌట్ 29, కుల్‌దీప్ యాదవ్ (సి) ఖవాజ (బి) సిడ్డిల్ 3, మహ్మద్ షమీ (సి) మాక్స్‌వెల్ (బి) స్టోనిస్ 1; ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 50 ఓవర్లలో 254/9; **వికెట్ల పతనం:** 1-1, 2-4, 3-4, 4-141, 5-176, 6-213, 7-221, 8-247, 9-254; **బౌలింగ్:** బెహ్రెన్‌డార్ఫ్: 10-2-39-2, రిచర్డ్సన్: 10-2-26-4, సిడ్డిల్: 8-0-48-1, లియాన్: 10-1-50-0, స్టోనిస్: 10-0-66-2, మాక్స్‌వెల్: 2-0-18-0.

పాండ్య, రాహుల్ తిరుగు ప్రయాణం

- 82 ఏళ్ల తర్వాత మరో సంఘటన

న్యూఢిల్లీ: ప్లేయర్స్‌కు సంబంధించిన వివాదాలు భారత క్రికెట్‌లో ఎక్కువవుతున్నాయి. ఈసారి హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్ భారత క్రికెట్‌కు అప్రతిష్ట తెచ్చారు. ఓ విదేశీ పర్యటన నుంచి ఆటగాళ్లను క్రమ శిక్షణ చర్య కింద వెనక్కి పంపడం 82 ఏళ్లలో ఇది రెండోసారి. 1963లో భారత జట్టు



ఇంగ్లాండ్ పర్యటనలో ఫస్ట్ క్లాస్ గేమ్‌లో అప్పటి కెప్టెన్ మహారాజ ఆఫ్ విజయనగరం లేదా విజ్జి పట్ల లాల అమర్‌నాథ్ అవిధేయత చూపారన్న ఆరోపణలతో ఆయనను వెనక్కి పంపారు. అనేక పర్యటనల్లో క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నారు. కానీ భారత క్రికెట్ చరిత్రలో తప్పు చేసిన క్రికెటర్లపై చర్యలు తీసుకునేందుకు వెనక్కి పిలిపించడం మాత్రం ఇదే తొలిసారి. లాలజీ (క్రికెట్ వర్గాలు ఆయనను ముద్దుగా పిలిచే పిలుపు) కెప్టెన్ విజ్‌తో విభేదాలో జట్టులోని రాజకీయాలను బయటపెట్టింది. బ్రిటీష్ ఇండియాలో రాచరిక రాష్ట్ర పాలకుడు మాత్రమే కెప్టెన్ అవుతాడు. సమర్థ్యమున్న వాడు కాదు. మార్టిన్ విలియమ్సన్ అనే ఆయన రాసిన 'రైట్ రాయల్ ఇండియన్ మెస్' కథనంలో



అమర్‌నాథ్ రాజకీయలకు బల య్యాడు. నోటికొచ్చినట్టు మాట్లాడి మూల్యం చెల్లించుకున్న పాండ్య, రాహుల్ మాదిరిగా. 'కొన్ని వారాలుగా వెన్ను నొప్పి గాయంతో బాధపడుతున్న అమర్‌నాథ్‌కు విశ్రాంతి ఇవ్వలేదు. లార్డ్స్ టెస్టులో ప్యాడ్స్ కట్టుకోమని చెప్పారు. ఆ తర్వాత బలవంతంగా విజ్జీ అతనికంటే ముందే బరిలోకి దిగాడు. మ్యాచ్ ముగింసేందుకు చివరి నిమిషాల్లో అమర్‌నాథ్‌ను పంపారు. మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చిన అమర్‌నాథ్ తన కొపాన్నంతా చూపించాడు. కిట్‌ను బ్యాగ్‌పైకి విసిరేసి పంజాబ్‌లో ఏదో గొణిగాడు' దీంతో అవిధేయత ప్రదర్శించాడన్న కారణంగా అమర్‌నాథ్‌ను భారత్‌కు పిలిపించారు. ఇప్పుడు పాండ్య, రాహుల్‌ను ఆస్ట్రేలియా పర్యటన నుంచి స్వదేశానికి పంపుతున్నారు.

గతం గతః

- కొత్త సీజన్‌లో సత్తా చాటుతానంటున్న పీవీ సింధు



బెంగళూరు: 'వరల్డ్ టూర్ ఫైనల్స్ అనేది పాతబడిపోయింది. ఇది కొత్త సంవత్సరం, కొత్త సీజన్. పాత వాటిని గురించి నేను ఆలోచించను' అని పీవీ సింధు చెప్పింది. ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్) సందర్భంగా నగరానికి వచ్చిన సింధు ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనింది. మళ్లీ మళ్లీ ఆమె ఇదే ప్రశ్నలను ఎదుర్కొంది. ఎందుకంటే గతేడాది ఐదు టోర్నీల్లో ఫైనల్‌కు చేరుకుని గెలవలేకపోయింది. కానీ చివరికి వరల్డ్ టూర్ ఫైనల్స్ టైటిల్ గెలిచింది. గతేడాది హాంకాంగ్ ఓపెన్ తర్వాత వరుసగా ఏడు టోర్నీల్లో సింధు రన్నరప్‌గా నిలిచింది. '2017 వరల్డ్ సూపర్ సిరీస్ ఫైనల్స్‌లో రజతం గెలిచినప్పటికీ నాకు సంతృప్తికరంగా లేదు. ఈ ఏడాది ఎలాగైన టైటిల్ గెలవాలి అనుకున్నాను. ఫైనల్‌కు చేరుకోగానే ఆ మ్యాచ్‌లో విభిన్నంగా ఆడాలని నిర్ణయించుకున్నాను. దానిపై దృష్టి పెట్టాను. నజోమి ఒకుహరపై ఆధిక్యత సంపాదించాను. కానీ అంత సౌకర్యంగా లేను. గెలుస్తానన్న విశ్వాసం కలగడం లేదు. ప్రతి పాయింట్ కీలకమని తెలుసు. ఆమె పుంజుకుంది. ప్రతి పాయింట్ చాలా కష్టతరమైంది. ఇద్దరికీ ప్రతి పాయింట్ చాలా కీలకం' అని సింధు వివరించింది. చివరికి సింధు 21+19, 21-17తో గెలిచి స్వర్ణ పతకాన్ని సాధించింది. 15 నెలల తర్వాత సింధుకు ఇది తొలి ఫైనల్ విజయం. 2017లో చివరిసారిగా సింధు కొరియా ఓపెన్‌లో గెలిచింది. 'ఆమె మళ్లీ రజత పతకమే గెలిచింది అన్న విమర్శలు రాకుండా ఉన్నందుకు చాలా సంతోషించాను' అని సింధు చిరునవ్వుతో చెప్పింది.

విమర్శలను పాజిటివ్‌గా తీసుకోవడం నేర్చుకున్నానని తెలిపింది. 'ఓటమిపాలైతే బాధ కలుగుతుంది లేదా టెన్షన్‌కు గురవుతాం. అయితే విమర్శలు మంచివి కావని నేనెప్పుడూ అనుకోలేదు. వాళ్లెందుకు నన్నెప్పుడూ విమర్శిస్తుంటారు? అని అనుకునేదానిని. నేను రజతం గెలిచినప్పుడు ప్రశంసించేది పోయి ఫైనల్లో ఓడిపోయానని అంటారు. గెలుపుకు ఓటమికి మధ్య చిన్న గీత ఉంటుంది. మనసు దిటవు చేసుకోవాలి. పాజిటివ్‌గా తీసుకోవాలి. గతంలో చేసిన తప్పులలో కొన్నింటినైనా సరిచేసుకుంటే మళ్లీ బలంగా ఆడొచ్చు. అది చాలు' అని సింధు పేర్కొంది. అయితే ఈ ఏడాది ఒలింపిక్ అర్హత టోర్నీలు ఉండటంతో 2019లో సత్తా చాటుతానని సింధు చెప్పింది. '2019లో బాగా ఆడతానని అనుకుంటున్నాను. త్వరలో ఒలింపిక్ అర్హత పీరియడ్ ప్రారంభమవుతుంది. కనుక మేము ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలి. ఎప్పుడైతే టాప్ ప్లేయర్స్ ఆడతామో మన విశ్వాసం రెట్టింపవుతుంది' అని సింధు పేర్కొంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam publications private limited, Printed at JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, Survey No:127, Plot No:12, Mallapur Village, Nacharam, Medchal District. Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade,4th&5th Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-46519999. E-mail Id: editor@manamnews.com.